తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :235 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 08 ఆదివారం డిసెంబర్ 202 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690


# కూటమికి సారథ్యం వహిస్తా

**ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధం**

భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..

చానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన



**కోల్‌కత్తా, డిసెంబర్7తెలుగు వెలుగు ప్రతినిధి:**

ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది.

వివరాలు 2లో

# ఎంవీఏ కూటములో విభేదాలు

కూటమి నుంచి వైదొలిగిన సమాజ్ వాదీ పార్టీ

**ముంబై, డిసెంబర్7తెలుగు వెలుగు ప్రతినిధి:**



మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి నుంచి బయటకొస్తున్నట్లు ఆ రాష్ట్ర సమాజ్ వాదీ పార్టీ వెల్లడించింది. ఎంవీఏలో భాగస్వామ్య పక్షమైన శివసేన (యూబీటీ)కి ఉన్న హిందూత్వ భావజాలం కారణంగా కూటమి నుంచి బయటకు వస్తున్నట్లు సమాజ్‌వాదీ పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు అబు అజ్మీ తెలిపారు.'బాబ్రీ మసీదు కూల్చివేతను సమర్థిస్తూ శివసేన (యూబీటీ) ప్రకటన ఇచ్చింది. ఆ పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే సన్నిహితుడు దానిని సమర్థిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎంవీఏ కూటమికి చెందిన నేతలు ఇలాంటి చర్యలకు పాల్పడితే బీజేపీకి వారికి తేడా ఏముంది?

వివరాలు 2లో



# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి

ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్

హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్

ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషన్

విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి

హైకోర్టు తీర్పుపై

సర్వత్రా ఉత్కంఠ!

**హైదరాబాద్, డిసెంబర్7 తెలుగు వెలుగు ప్రతినిధి:**

తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు.

వివరాలు 2లో



# తామూ కోరుకుంటున్నది అదే

మమత వ్యాఖ్యలపై సంజయ్ రౌత్ స్పందన

**న్యూఢిల్లీ, డిసెంబర్7 తెలుగు వెలుగు ప్రతినిధి:**

అవకాశం ఇస్తే ఇండియా కూటమి సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించిన విషయం తెలిసిందే. దీదీ ప్రకటనపై శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ తాజాగా స్పందించారు.

వివరాలు 2లో

తుమ్మల వ్యాఖ్యలపై

# కేటీఆర్ మండిపాటు

అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం :

మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్7 తెలుగు వెలుగు ప్రతినిధి:**

డబ్బులు వచ్చే వ్యవసాయం చేయాలే తప్ప.. అడుక్కుతినే బతుకు వద్దంటూ రైతులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, రైతును రహదారులపైకి లాగిన మీరా

వివరాలు 2లో

# నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు

వేములవాడ వివాదంపై మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్,డిసెంబర్7తెలుగు వెలుగు ప్రతినిధి:**

వివరాలు 2లో

కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను

# పోషించారా?





● గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్? ● కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు ● ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు ● కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు ● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ● నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ ● మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతది ● కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన ● బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**నల్గొండ,డిసెంబర్7తెలుగు వెలుగు ప్రతినిధి:**

వివరాలు 2లో

కాంగ్రెస్ అంటేనే

# ఏమార్చడం

పచ్చటి పొలాల్లో చిచ్చుపెడుతున్న రేవంత్

ప్రజాపాలన కాదు.. నిర్బంధ పాలన : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్7 తెలుగు వెలుగు ప్రతినిధి:**



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారని విమర్శించారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేంత్‌రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా?

వివరాలు 12లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి. సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిన, రైతాంగం ఎప్పటి నుండో డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్దత, రుణ మాఫీ వంటి చర్యలకు తక్షణం శ్రీకారం చుట్టాలి.

## కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన

## కూటమికి సారథ్యం వహిస్తా

మొదటి పేజీ తరువాయి

బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్?పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు.బంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టకుండా చేయటంలో మమత బెనర్జి విజయవంతం అయ్యారని ఆ పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ప్రశంసించారు. బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ కూటమికి నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడవుతారని ఆర్?జేడీ అభిప్రాయపడింది. హరియాణా, మహారాష్ట్ర ఫలితాలపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఇండియా కూటమి సారథ్యం వహిస్తున్న ఆ పార్టీ మిత్రపక్షాలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని దుయ్యబట్టారు.

## ఎంవీఏ కూటములో విభేదాలు

మొదటి పేజీ తరువాయి

మేం ఇంకా ఎందుకు వారితో కలిసి ఉండాలి? మహా వికాస్ అఘాడీ నుంచి మేం వైదొలుగుతున్నాం. ఇదే విషయాన్ని పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లాం.' అని అబు అజ్మీ పేర్కొన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతపై శివసేన (యూబీటీ) ఎమ్మెల్సీ మిలింద్ నర్వేకర్ సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్ట్ చేశారు. 'ఈ పని చేసిన వారి పట్ల నేను గర్వంగా ఉన్నా' అని శివసేన వ్యవస్థాపకుడు బాల్ ఠాక్రే చేసిన వ్యాఖ్యలను రాసుకొచ్చారు. అటు ఓ వార్తాపత్రికలోనూ దీనిపై ప్రకటన ఇచ్చారు. ఈ పరిణామాలపై సమాజ్‌వాదీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలుపొందారు.ఇదిలా ఉండగా హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి ఓటమి చవిచూసిన నేపథ్యంలో కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయి. ఇప్పటికే ఈ కూటమి పనితీరుపై బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా విమర్శలు చేశారు. అవకాశం వస్తే ఇండియా కూటమికి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలనని ఆమె అన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ - ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

## తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్ మండిపాటు

మొదటి పేజీ తరువాయి

రైతుల గురించి మాట్లాడేదని మండిపడ్డారు. రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా రైతుల గురించి మాట్లాడేదంటూ ధ్వజమెత్తారు. రైతులు ఎప్పుడూ ఆశపడతారు తప్ప అడుక్కోరని చెప్పారు. వారికి సమయం రాకపోదని, మీకు తగిన గుణపాఠం చెప్పకపోరంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'రైతే రాజు నినాదం కాదు కేసీఆర్ ప్రభుత్వ విధానం. అడగకుండానే రైతుబంధు.. అడగకుండానే రైతుబీమా.. అడగకుండానే సాగునీళ్లు.. అడగకుండానే ఉచితంగా 24 గంటల కరంటు.. అడగకుండానే 100 శాతం పంటల కొనుగోళ్లు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనతో వ్యవసాయ రంగం వెన్నువిరిగి, బతుకుదెరువు కోసం వలసబాట పట్టిన అన్నదాతలలో ఆత్మవిశ్వాసం నింపి వ్యవసాయం దండగ కాదు పండగ అని చాటిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. కరోనా విపత్తులోనూ కర్షకులకు బాసటగా నిలిచిన చరిత్ర కేసీఆర్ గారిది. ప్రతి ఊరికీ వెళ్లి పంటలు కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ గారిది. రైతుబంధును రాజకీయం చేసి, రైతుభరోసా అంటూ భ్రమలు కల్పించి, రైతుభీమాను మాయం చేసి, 24 గంటల ఉచిత విద్యుత్తును ప్రశ్నార్థకం చేసి.. పంటల కొనుగోళ్లకు పాతరవేసి సాగునీళ్లను సాగనంపి.. అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి రైతును రహదారుల పైకి లాగిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! రైతుభరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో కనికట్టు చేసిన మీరా.. రైతుల గురించి మాట్లాడేది! ఇల్లిల్లూ తిరిగి అబద్ధపు హామీలు ఇచ్చి నాడు ఓట్లు అడుక్కున్న చరిత్ర మీది. అధికారం దక్కాక ఇల్లిల్లూ తిరిగి ఎమ్మెల్యేలను అడుక్కుని, కొనుక్కున్న చరిత్ర మీది. రైతులు ఎప్పుడూ.. ఆశపడతారు తప్ప అడుక్కోరు. సమయం రాక పోదు, మీకు గుణపాఠం చెప్పక పోరు. జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## తామూ కోరుకుంటున్నది అదే

తాము కోరుకుంటున్నది కూడా అదే అని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై మాట్లాడేందుకు త్వరలో కోల్‌కతా వెళ్లనున్నట్లు చెప్పారు. 'మమతా జీ అభిప్రాయం మాకు తెలుసు. ఆమె భారత కూటమిలో ప్రధాన భాగస్వామి కావాలనే మేమూ కోరుకుంటున్నాం. దీదీ అయినా, అరవింద్ కేజ్రీవాల్ అయినా, శివసేన అయినా.. మేమంతా కలిసే ఉన్నాం. ఈ విషయంపై మమతా బెనర్జీతో మాట్లాడేందుకు మేము త్వరలో కోల్‌కతా వెళ్తాం' అని సంజయ్ రౌత్ విలేకరుల సమావేశంలో అన్నారు. కాగా, ప్రతిపక్ష ఇండియా కూటమి పనితీరు పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం బెంగాల్ వార్తా చానెల్ న్యూస్ 18 బంగ్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష కూటమికి సారథిగా వ్యవహరిస్తూ రెండు బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలనని చెప్పారు. ఇండియా కూటమిని తాను ఏర్పాటు చేశానని, అవకాశం ఇస్తే కూటమి సజావుగా నడిచేలా చూసుకుంటానని మమత చెప్పారు. బెంగాల్ నుంచే కూటమిని నడిపించగలనని పేర్కొన్నారు. మొదటి పేజీ తరువాయి

## నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా దుష్ప్రచారం జరిగిందంటూ, ప్రచారంలో ఉన్న వార్తలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. ఈ క్రమంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వదంతులను మంత్రి కొండా సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించిన సీఎం ఫడ్నవీస్

ముంబై, డిసెంబర్7 తెలుగు వెలుగు ప్రతినిధి:

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే , అజిత్ పవార్ లు కూడా ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర శాసనసభ శనివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎంలతోపాటు ఎమ్మెల్యేలంతా శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకుముందు విధాన్ భవన్ కాంప్లెక్స్ ఆవరణలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి సీఎం, డిప్యూటీ సీఎంలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు.

# ఏడాది కాంగ్రెస్ పాలనలో మార్పు రాలే..
# బతుకులు మారలే..!

## కొత్త రేషన్ కార్డు ఇచ్చే దమ్ము ధైర్యం లేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం...

ఆర్ఎస్ లెక్కనే కాంగ్రెస్ పాలన...
జూట మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారు..?

దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై నిలదీస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వానివి 6 అబద్ధాలు 66 మోసాలు ...

కాంగ్రెస్ గ్యారంటీల గారడి, అబద్దాల హామీలను ప్రజలకు వివరించడానికే బిజెపి పోరుబాట...

టవర్ సర్కిల్ సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు....



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7**

తెలంగాణ రాష్ట్రంలో మారింది పాలకులేనని, గత బిఆర్ఎస్ అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని , పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దొందు దొందేనని, రాష్ట్ర పాలనలో మార్పు రాలేదని, ప్రజల బతుకులు మారలేదని, మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో హామీలతో ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబా ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున శాతవాహన యూనివర్సిటీ నుండి టవర్ సర్కిల్ వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టి సభ నిర్వహించారు. ఇట్టి ర్యాలీ, సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారం కోసం అడ్డగోలు హామీలు, గ్యారంటీలను ఇచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రజల తరఫున బిజెపి పోరుబాట చేపట్టిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతుందని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారెంటీ నైనా సక్రమంగా అమలు చేయలేకపోయిందన్నారు. కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లదీసింది తప్ప ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేకపోయిందన్నారు . రైతు భరోసా రూ . 15వే లు, రైతు కూలీలకు 12వేలు, మాయ మాటలే తప్ప ఆచరణలో లేదన్నారు.రుణమాఫీ అరకొరేనని, వరి బోనస్ పై బోగస్ మాటలు చెబుతున్నారని విమర్శించారు. మహాలక్ష్మి అని మహిళలను మోసం చేశారన్నారు. ఆడబిడ్డలకు ప్రతినెల ఇస్తామన్న రూ.2500 ను అటకెక్కించారని , రూ.500 సిలిండర్ రాయితీ కార్యక్రమం అరకోరాగానే కొనసాగించిందన్నారు . పేదలకు సొంతిల్లు కలగానే మిగిలిపోయిందని, ఒక డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల సహాయం అందించలేదని విమర్శించారు. యువ వికాసం పథకం ద్వారా అందిస్తామన్న ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఉత్తిత్తి హామీలుగా మారాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు , వాగ్దానాలు హామీలు కోకొల్లలు ఉన్నాయని, అందులో ఏ ఒక్కటి కూడా సక్రమంగా నెరవేర్చలేకపోయిందన్నారు. ఒకప్పుడు రెండు వేల పింఛన్ వచ్చుడే గగనం అనుకుంటే , రూ.4,000 పింఛన్ ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఆరు అబద్దాలు, 66 మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. జూట మాటలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజం అని, అందుకే మోసాలను నిలదీయడానికి బిజెపి పోరాటం చేస్తుందన్నారు.
ఇట్టికార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, టౌన్ 1,2 కన్వీనర్లు కోలగని శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, కన్నబోయిన ఓదెలు, మండల , జోన్ అధ్యక్షులు కంచె శేఖర్, కదార్ల రతన్, అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, పురం హరి, తనకు సాయి, కార్పొరేటర్లు వంగల పవన్, బండ రమణ, నాగసముద్రం ప్రవీణ్, కొలగని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, రాజు , జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, రాజు, లడ్డు ముందద, మాసం గణేష్, శివానందం తోపాటు కరీంనగర్ అసెంబ్లీ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలోనేడు మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన

**హైదరాబాద్:డిసెంబర్ 07 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లింగంపేట్, నాగిరెడ్డిపేట్, మండలాలతోపాటు. జుక్క ల్, ఎల్లారెడ్డి, నియోజకవర్గా ల్లో మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఈరోజు పర్యటించ నున్నారు. మొదట నిజాంసాగర్ మండలంలో నిజాంసాగర్ ప్రాజెక్టు సందర్శన ఆ తర్వా త జుక్కల్ మండలంలోని కౌలాస్ కోట సందర్శన అక్కడి నుండి మద్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాల శంకుస్థాపన అనంతరం మద్నూర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం..తరువాత ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాల నుండి 10 గంటల 35 నిమిషాల వరకు రెండు గంటల్లో జుక్కల్ నియోజకవర్గం లో మంత్రి పర్యటన జరగ నుంది. మంత్రి పర్యటన విజయ వంతం చేయడానికి మ ద్నూర్ మండల కేంద్రంలో భారీ ఏర్పాట్లు జరుగుతు న్నాయి. జుక్కల్ నియోజ కవర్గంలోని ఎనిమిది మండ లాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు భారీ ఎత్తున హాజరుకావాలని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు నియోజకవర్గం నాయకు లకు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు....

# నిఖిలా కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ కు ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ అవార్డు

**డిసెంబర్ 7 తెలుగు వెలుగు**

ఎన్ సి డి కి ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ అందుకున్న ఎన్ సి డి ఎండీ శ్రీనివాస్ రావు వెలువోలు ,శంకర్ పల్లి మండలంలోని మోకిలా లో నిఖిల కన్స్ట్రక్షన్ డెవలపర్స్ చేపడుతున్న నాణ్యమైన కట్టడాలకు ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ ను తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఎన్ సి డి అధినేత శ్రీనివాసరావు వెలువోలు అందుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో మెట్రో రైల్ కు వచ్చిన తర్వాత ఎన్ సి డి కు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సంస్థ నుంచి రావడం జరిగింది, మా నిఖిల కన్స్టన్స్ డెవలపర్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన నిర్మాణం చేపడుతుందని అలాగే ఇప్పుడు మోకిలలో శర వేగంగా పూర్తి చేసుకుంటున్న రాయల్ పెవిలియన్ అందుకు నిదర్శనం అని అన్నారు, , భవిష్యత్తులో కూడా మా సంస్థ నుంచి అంతర్జాతీయ ప్రమాణలతో కూడిన నిర్మాణాలు చేపడతామని అన్నారు, ఇప్పటివరకు ఎన్సిడి కి ఐ ఎస్ ఓ 9001:2015 క్వాలిటీ స్టాండర్డ్ సర్టిఫికెట్, ఐ ఎస్ ఓ 14001:2015 ఇన్వీరాన్మెంటల్ స్టాండర్డ్ సర్టిఫికెట్, ఐ ఎస్ ఓ 45001:2018 అకుపేషనల్ %డ% సేఫ్టీ స్టాండర్డ్ సర్టిఫికెట్, ఐ ఎస్ ఓ10002:2018 కస్టమర్ సాటిస్ఫేషన్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్ రావడం జరిగిందని అన్నారు, ఈ సర్టిఫికెట్లు రావడానికి ముఖ్య కారణం క్వాలిటీ తో నిర్మాణం చేపట్టడం సమయానికి ఫ్లాట్స్ అందించడం పర్యావరణం కాపాడడం నాణ్యమైన నిర్మాణాలు చేపట్టడం ద్వారా వచ్చినాయని అన్నారు,ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామైన భీమ్ భరత్ పాల్గొన్నారు




# జాతీయస్థాయిహాకీ కోచ్ గా వేముల రవికుమార్.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7)**



జాతీయ స్థాయి హాకీ జట్టు కోచ్ గా వేముల రవికుమార్ ను ఎస్ జి ఎఫ్ టీ ఎస్ సెక్రటరీ రామ్ రెడ్డి నియమించినట్లు. కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ శనివారంఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 9-నుండి -14 వరకు మధ్యప్రదేశ్ లోని మండాసూర్ లో జరిగేజాతీయస్థాయి హాకీ అండర్ 14 గర్ల్స్ టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్రానికి హాకీ కోచ్ గా శంకరపట్నం మండలం మెట్టిపల్లి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వేముల రవికుమార్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రవికుమార్ ఎంపిక పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ శాశ్వత అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్,క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య హాకీ క్లబ్ కార్యదర్శి ఉమామహేశ్వర్, కోచ్ టీ శ్రీనివాస్, క్లబ్బు ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, హాకీ క్రీడాకారులు గుద్దేలుగుల సమ్మయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరునారి విష్ణుకుమార్, రాజేష్,సాయి కృష్ణ ప్రదీప్ లు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన ఆటో యూనియన్ కార్యవర్గాన్ని సన్మానించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 7 తెలుగు వెలుగు**

భారత రాష్ట్ర సమితి కార్మిక సంఘం బి.ఆర్.ఎస్.కె.వి ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా తాత రాములు, ప్రధాన కార్యదర్శిగా జంగిడి వెంకటయ్య ఎన్నికైనందుకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో అధ్యక్షులు, కార్యదర్శులను సన్మానించిన అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల ఆప్యాయతతో వ్యవహరించాలి అని ప్రయాణికులను దేవుళ్ళుగా భావించాలి అని అన్నారు.ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని వారికిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ హయాములో కార్మిక సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు అని అనేక చోట్ల కార్మిక భవనాలు నిర్మించామని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.నూతన కార్యవర్గాన్నికి అభినందనలు తెలిపిన రావుల. నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ కార్య వర్గాన్ని ఫోన్ ద్వారా రావుల చంద్రశేఖరరెడ్డి అభినందించిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,నందిమల్ల. అశోక్,కేమాణిక్యం, ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,జాత్ర నాయక్, నీల స్వామి, గౌడ నాయక్,చిట్యాల.రాము, జె.శ్రీనివాసులు,యాదయ్య,రాములు, శ్రీను,మన్నెం తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి..

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి..

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామాల పంచాయతీలు మున్సిపల్ డివిజన్లు వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు.. శుక్రవారం నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ రాహుల్ రాజ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలు సేకరిస్తూ ఆన్లైన్లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.. క్షేత్ర స్థాయిలో సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శి ఇతర సిబ్బంది అందరికీ యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపీడీవోలకు తాసిల్దార్ లకు ఆదేశించారు.. సర్వే సందర్భంగా దరఖాస్తులు వివరాలు పక్కగా సేకరిస్తూ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్లో వివరాలు అప్లోడ్ చేయాలని అన్నారు.. ఎలాంటి ఒత్తిళ్లకు తలోగకుండా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు సర్వే జలపాలని అధికారులకు సూచించారు.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా జరుగుతుందని అన్నారు.. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీకున్నీసా.. తాసిల్దార్ గ్రేసీ బాయ్.. ఎంఈఓ వెంకటేశం రాయిని మధుసూదన్ దాదంపల్లి నారా గౌడ్ రంగరి సంతోష్ సుభాష్ గౌడ్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..





# శబరిమల మహాపాదయాత్ర పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు

**తెలుగు వెలుగు ప్రతినిధి.రాయికల్ డిసెంబర్ 7:**

శబరిమల మహాపాదయాత్ర పూర్తయిన సందర్భంగా రాయికల్ పట్టణం నుండి బయలుదేరిన అయ్యప్ప భక్తులు విజయవంతంగా తమ యాత్రను ముగించారు.ఈ మహాపాదయాత్రను ప్రతి ఏడాది శబరిమల ఆలయాన్ని సందర్శించేందుకు భక్తులు నిర్వహిస్తారు. ఈ యాత్రలో అయ్యప్ప భక్తులు కఠిన నియమాలను పాటిస్తూ, భక్తి, భవ్యతలతో ముందుకు సాగుతారు.రాయికల్ పట్టణం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు పాల్గొన్నారు.1250 కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి, వారు శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని,తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఐదోసారి దీక్షను ధరించిన రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆత్మీయత, ఆధ్యాత్మికతతో కూడిన ఈ యాత్ర భక్తుల జీవితాలలో ప్రాముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందనీ,ఈ మహాపాదయాత్ర సందర్భంగా భక్తులు అయ్యప్ప మాలలు ధరించి,కష్టనష్టాలను తట్టుకొని పాదయాత్ర కొనసాగించారనీ,ఈయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఆత్మానందం కలిగించిందని అన్నారు.



# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన

## కుమ్మరి పల్లి పాఠశాలప్రధానోపాధ్యాయులు

**తెలుగు వెలుగు ప్రతినిధి .రాయికల్ డిసెంబర్ .7.**

జగిత్యాల లోని పురాతన ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ బోధనోపకరణాల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , %ణజమీ% చైర్మన్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాము గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.



## ప్రజా అవసరాల పరిష్కారమే

# మా ఎజెండా.

**ఇచ్చిన హామీలకు మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం..**

**నీలం మధు ముదిరాజ్..**

**ప్రతి పథకాని సవివరంగా వివరించిన నీలం..**

**బచ్చుగూడలో ప్రజా పాలన విజయోత్సవాలు..**

**హాజరైన ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్..**

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామపంచాయతీ పరిధిలో పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు సాయి కుమార్, నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్ గార్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్ల పాటు నిర్లక్ష్యం చేసిన అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఏడాదిలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పాలనను చూపిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని విడతల వారీగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీని పూర్తి చేశామని, సంక్రాంతి సందర్భంగా పెట్టుబడి సహాయమైన రైతు భరోసాను సైతం జమ చేస్తామని తెలిపారు. పదేండ్ల పాటు గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికొదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనను తెలంగాణ అస్తిత్వానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతోందని దశలవారీగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా మార్చుతామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో %ూజజ% మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కాట సుధారాణి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# యాసంగికి సాగు నీరివ్వాలి ఎమ్మెల్యే ని కలిసిన రైతులు

తెలుగు వెలుగు న్యూస్ పెబ్బేరు

యాసంగి పంట కోసం సాగునీరు విడుదల చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడు మేఘారెడ్డికి జూరాల కాలువ పంట పొలాలకు సాగునీరు అందించాలని శనివారం ఉదయం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో (వై) శాఖాపూర్ గ్రామ రైతులు కాంగ్రెస్ నాయకుడు కావలి గోవింద్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యేనుకలిశారు ఇంటిని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి యాసంగి పంట పూర్తి అయ్యేవరకు రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని రైతులు తెలిపారు వరి సన్న రకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ వచ్చిన జక్కుల గోవింద్,ఎరుకలి శాంతయ్య, వెంకటచలం,పగడాల మహానంది,బలరాం గొల్ల బాలస్వామి,రైతులకు అయన శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రమేష్,జక్కులరవి,జక్కుల గోపాల్,తదితరులు పాల్గొన్నారు.



# జంట నగరాల్లో ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సేవలు ప్రారంభం....

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

ప్రభుత్వం సూచనల మేరకు హైదరాబాద్ జంట నగరాల్లో ఆర్టీసీ కార్గో ఇంటి ఇంటి కి సేవలు ప్రారంభం అయ్యయాని %ఱ.ఎ%. శ్రీ మల్లేషయ్య గారి ఆదేశం మేరకు నేడు మొదటి బుకింగ్ ను పెద్ద శంకరం పేట కు చెందిన పురోహితులు గుడి. చంద్రశేఖర్ గారి పార్సెల్ ను బుక్ చేసి నల్లకుంట లోని శ్రీ. చిదిరే. విజయ్ కుమార్ శర్మ గారి కి డోర్ డెలివరి కి పంపినట్లు స్థానికి ఆర్టీసీ కార్గో ఉద్యోగి శ్రీ. వైద్యనాత్ స్వామి ఒక ప్రకటనలో తేలిపినారు... ఈ సందర్భంగా వైద్య నాథ్ మాట్లాడుతూ పెద్ద శంకరం పేట మండల ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు....



# పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం.

**ఫిజికల్ గా ఫిట్ ఉన్నప్పుడే ఎలాంటి విధులనైన సమర్థవంతంగా చేయగలం.**

**కొత్త నియామకమైన ఎ.ఆర్, సివిల్ కానిస్టేబుల్స్ కు వీక్లీ పెరేడ్..**

**వీక్లీ పెరేడ్ లో భాగంగా వివిధ సెక్షన్, వర్టికల్స్ విభాగాలపై అవగాహన కార్యక్రమం.**

**ప్రజలలో పోలీసు ఇమేజ్ పెంచే విధంగా విధులు నిర్వహించాలి.**

**: జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

నాడు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు నూతనంగా నియమించబడిన ఎ.ఆర్ మరియు సివిల్ కానిస్టేబుల్స్ కు ఫిజికల్ ఫిట్నెస్/ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పరేడ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారు పేర్కొన్నారు. 9 నెలల ట్రైనింగ్ అనంతరం పూర్తి స్థాయిలో ఫిట్ గా ఉన్న మీరు ఈ ఫిట్నెస్ ను కాపాడుకోవాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉన్నప్పుడే ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలం అని అన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, ఆపదలో స్టేషన్ కు వచ్చిన వారికి మీ మాటతీరు వారిలో ఒక భరోసాను కల్పించాలని అన్నారు. మీ యొక్క ప్రవర్తన.. ప్రజలలో పోలీస్ యొక్క ఇమేజ్ పెంచే విధంగా ఉండాలని, ప్రతి పనిని పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. వీక్లీ ప్రతిపాదికన నిర్వహిస్తున్న ట్రైనింగ్ కార్యక్రమంలో పోలీస్ శాఖ పని తీరు, వివిధ సెక్షన్స్, వర్టికల్స్ మరియు నూతన చట్టాల గురించి వివరించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు అన్ని విభాగాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రోజు నిర్వహించే విధులను డైరీలో రాయని సూచించారు. అన్ని రకాల విధుల గురించి అవగాహన కలిగి ఎలాంటి విధులనైనా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. పోలీస్ స్టేషన్ నందు సీనియర్స్ తో మరియు అధికారులతో మర్యాదగా నడుచుకోవాలని, అధికారులు చెప్పిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ నందు నివాసం ఉండాలని 24ని7 అందుబాటులో ఉంటూ





ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఇతర దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు ప్రమాదలకు దారితీసే అవకాశం ఉందని పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ నందు నివాసం ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్.ఐ.లు రామ రావ్, మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్, ప్లటూన్ ఇంచార్జ్ లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతలు కావాలి

**కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనాపూర్ బక్కప్ప**

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

మండలంలోని కోనాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వాయిస్తున్నా సీఎం కప్ టోర్నమెంట్,ఈ సందర్భంగా కోనాపూర్ బక్కప్ప,మరియు చిరంజి దశరథ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సాహకాలు అందిస్తూ,విద్యార్థులు ప్రపంచ స్థాయికి చేరే విధంగా చేయాలనే సంకల్పంతో ఈ పోటీలు నిర్వహించారు,విద్యార్థులు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరడం జరిగింది...ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.....




# 19వ వార్డు ప్రజలకు చెత్తబుట్టలను పంపిణీ చేసిన

**వార్డ్ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్**

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

సదాశివపేట పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తన చేతుల మీదుగా మన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు సదాశివపేట పట్టణంలోని 19వ వార్డు ప్రజలకు తడి చెత్తను మరియు పొడి చెత్తను సేకరించుటకు గాను ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వార్డు ప్రజలకు ప్రతి ఇంటికి రెండు డబ్బాలను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పట్లూరి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇండ్లలోని తడి మరియు పొడి చెత్తను వేరు చేసి ఈ రెండు డబ్బాలలో వేయాలని, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఈ రెండు డబ్బాలను ఇచ్చినట్లయితే వారు కూడా వేరుగా తీసుకెళ్లడానికి వీలుంటుందని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ గుండు రవి, తుకారం మరియు వార్డు ఆఫీసర్ మధుసూదన్, ఆర్పి ఉమా, వార్డు ప్రజలు ఆంజనేయులు, , పద్మ, తదితరులు పాల్గొన్నారు





# జాతీయస్థాయి కి ఎంపికైన హాకీ క్రీడాకారుల కు అభినందనల వెల్లువ

**కరీంనగర్ వన్ టౌన్ ఎస్ఐ భాస్కర్ రెడ్డి...**

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7)

ఈనెల 9- నుండి 14 వ తారీకు వరకు మధ్యప్రదేశ్ మడాసూర్ లో జరగనున్న అండర్ 14 గర్ల్స్ హాకీ టోర్నమెంట్ కు ఎంపికైన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ హాకీ క్రీడాకారులు మైటీ ఏంజెల్,సహస్ర,పరిణిత,అవిఘ్న, మిధున లను హుజురాబాద్ హాకీ సీనియర్ క్రీడాకారులు,కరీంనగర్ వన్ టౌన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డి అభినందించారు..విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని పేర్కొన్నారు..జాతీయ స్థాయిలోనే కాకుండా ఇండియాకు కూడా ఆడేఅంత కృషి పట్టుదలతో క్రీడల్లో ముందుకెళ్లాలని క్రీడాకారుల కు సూచించారు..



# యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన గంగారపు మహేష్ శాలువాతో సత్కరించి అభినందించిన

**కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్..**

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7

ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన గంగారపు మహేష్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు,కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబును,ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు గంగారపు మహేష్ ను శాలువతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వాళ్లకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అనేదానికే ఉదాహరణ గంగారపు మహేష్ అని ఉన్నారు...యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ మాట్లాడుతూ.. తను కొన్ని సంవత్సరాలుగా, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థుల సమస్యలపై, గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేశానని మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీచేసి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యానని తన ఎన్నికకు సహకరించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు...కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం తో పాటు యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసిన వొడితల ప్రణవ్

## - ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక.

- ఎంజెపిటీబి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు.
- విద్యార్థుల్లో ధైర్యాన్ని,భరోసా నింపడానికే ఈ సందర్శన..
- నేరుగా పిల్లలతో మధ్యాహ్న భోజనం.
- సౌకర్యాల విషయంలో పిల్లలకు ఏలాంటి ఇబ్బందులు ఉండొద్దు.
- కలిసి రండి,విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని బీఆర్ఎస్ నాయకులకు సూచన.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7**

గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల సౌకర్యాలు చేపడుతున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక,సైదాపూర్ మండలాల పరిధిలోగల ఎంజెపిబిటి బాలుర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతులపై ఆరాతీసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.గతానికంటే భిన్నంగా విద్యార్థుల డైట్ విషయంలో అనేక రకాల చర్యలుతీసుకుంటున్నామని,మధ్యాహ్న భోజన విషయంలో ఇంటిని మరిపించేలా మంచి పౌష్టికాహారాన్ని అందజేసేలా కృషి చేస్తున్నామని,పదేళ్లుగా పెరగనటువంటి డైట్,కాస్మోటిక్ చార్జులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 40 శాతం పెంచామని ఇది పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అవస్థవాలు మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కూడా పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేసిన తర్వాత సౌకర్యాలపై ఆరా తీయాలని సూచించారు.ఈ విషయంలో సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు మాట్లాడామని నాణ్యత విషయంలో ఎక్కడ తగ్గకూడదని ఇప్పటికే పలు సూచనలు చేసినట్టు తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ల సంబంధాలతో ప్రభుత్వం పై బురద చల్లె ప్రయత్నం చేస్తే చూస్తూఊరుకోమని





హెచ్చరించారు.పాఠశాలలను సందర్శించినప్పుడు పిల్లలు,వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని ఇది బీఆర్ఎస్ నాయకులు గమనించాలని కోరారు.

### ఛత్తీస్గఢ్లోని నారాయణపూర్ జిల్లా అడవుల్లో

# భద్రతా బలగాల బృందం గస్తీ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నారాయణపూర్. ఛత్తీస్గఢ్లోని నారాయణపూర్ జిల్లా అడవుల్లో భద్రతా బలగాల బృందం గస్తీ తిరుగుతోంది . పెట్రోలింగ్లో భద్రతా బలగాలు ఎల్పీజీ సిలిండర్లు, వెల్డింగ్ గ్యాస్ సిలిండర్లు, ఫోల్డబుల్ కుర్చీలు, డిటోనేటర్లు,నక్సలైట్ల యూనిఫారాలు, పిట్టు బ్యాంగ్లు, సోలార్ ప్లేట్లు, ఆయుధ తయారీ యంత్రాలు, పెద్ద పెట్టెలు,ఆయిల్ టిన్లు, సబ్బులు, పెద్ద మొత్తంలో నక్సలైట్ సాహిత్యం లభించాయి .నక్సలైట్ మెటీరియల్స్ దొరికాయి.వాలా-పంగూర్ గ్రామంలోని అటవీప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించగా భద్రతా బలగాలు వంటగ్యాస్ సిలిండర్, వెల్డింగ్ గ్యాస్ సిలిండర్,ఫోల్డబుల్ చైర్, డిటోనేటర్, నక్సలైట్ యూనిఫాం,పిత్తు బ్యాంగ్, సోలార్ ప్లేట్, ఆయుధ తయారీ యంత్రం, పెద్ద పెట్టె, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ప్రభాత్ కుమార్ తెలిపారు. ఆయిల్ టిన్, సబ్బు మరియు పెద్ద మొత్తంలో నక్సలైట్ సాహిత్యం మరియు ఇతర నక్సలైట్ రోజువారీ ఉపయోగకరమైన పదార్థాలు కనుగొనబడ్డాయి. నారాయణపూర్ పోలీసులకు ఈ తరహా నక్సలైట్ మెటీరియల్ ఎప్పుడూ అందలేదు. ఇలాంటి మెటీరియల్ దొరకడం పోలీసులకు చాలా ఆశ్చర్యం కలిగించింది. అమర్డ్ ఎన్ కౌంటర్:దట్టమైన అడవులను కప్పిపుచ్చుకుని నక్సలైట్లు తప్పించుకున్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణం మరియు మండలానికి చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను సదాశివపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు...మొత్తం 25 చెక్కులు, విలువ 7,17,500=00 సి ఎం ఆర్ ఎఫ్ అందచేయటంలో కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వీరేశం, పార్టీ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు,కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.





# 18న గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశాలకు ప్రకటన

## ఫిబ్రవరి 23న పరీక్ష ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి వర్షిణి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశాల కోసం ఈ నెల 18న ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన జారీ చేయనున్నట్లు ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి, ఉమ్మడి ప్రవేశ పరీక్ష కన్వీనర్ వర్షిణి తెలిపారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2025 ఫిబ్రవరి 23న నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి మే నెల 15 నాటికి ప్రవేశాలు పూర్తిచేస్తామన్నారు. పదో తరగతి పాసైన ఎస్సీ గురుకుల సొసైటీ విద్యార్థు లకు సొసైటీ జూనియర్ కళాశాలల్లో నేరుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. ఉమ్మడి ప్రవేశపరీక్ష దరఖాస్తు, సొసైటీల వారీగా సీట్ల కేటాయింపు మరింత సరళీకృతం చేశామని వివరించారు. శుక్రవారమిక్కడ సంక్షేమ భవన్ లోని సొసైటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. "గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ తరహా ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాం. సరకుల నిల్వ డబ్బాలు కొనేందుకు గురుకుల పాఠశాలకు రూ.20 వేల చొప్పున కేటాయించాం. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లోకి అనుమతి లేకుండా ఎవరైనా ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పోలీసు కేసులు నమోదు చేస్తాం. విద్యా ర్థులకు కొత్త మెనూ త్వరలో ప్రకటిస్తాం. రాజకీయాల కోసం గురుకుల వి

# సంగారెడ్డి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం ప్రకటన పట్ల హర్షం

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**



.ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర. కేంద్ర ప్రభుత్వం జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేస్తూ ప్రకటన చేయటం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయం డిమాండ్ ను తెలంగాణ లో కొత్త జిల్లా ల ఏర్పాటు చేసినప్పటి నుండి చేస్తున్నామని ఇప్పటి కైనా కేంద్రం సంగారెడ్డి జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు చేయడం తో సంగారెడ్డి జిల్లా లోని వందలాది గ్రామీణ నిరుపేద విద్యార్థులకు మరియు ఇతర విద్యార్థులుకు సీ బి స్ ఈ సిలబస్ లో చదువు కునే అవకాశం కలుగుతుందని అదే విదంగా టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగ అవకాశలు సైతం నిరుద్యోగ యువత కు వచ్చే అవకాశం ఉందని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నవోదయ విధ్యాలయం ఏర్పాటు కు స్థల సేకరణ చేసి నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసి సంగారెడ్డి జిల్లా విద్యార్థుల కోసం జవహర్ నవోదయ విద్యాలయం సకాలంలో ప్రారంభం చేయాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో మహిళా మృతి.

**తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 7**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని మాదారం టౌన్షిప్ బట్టలు అరెస్తుండగా విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన ఘటన తాండూరు మండలంలో చోటు చేసుకుంది పులగం సుమలత అని మహిళా ఇనుప తీగ తగలడంతో అక్కడికక్కడే పడిపోయింది ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఆమెను గమనించలేదు దీంతో చేతులు పూర్తిగా కాలిపోయాయి సుమలత అక్కడికక్కడే మృత్యువాత పడింది మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## మెదక్ జిల్లావిద్యాధికారి రాధాకిషన్

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పెద్దశంకరంపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, వసతి గృహంతో పాటు మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉత్తులూరు ప్రాథమికోన్నత పాఠశాలను మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కూరగాయలను సరుకుల నాణ్యతను విద్యార్థుల కోసం వండిన మధ్యన భోజనాన్ని పరిశీలించి కస్తూర్బా గాంధీ హాస్టల్ వార్డెన్ కు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో కూరగాయలు, గుడ్లను వంటశాలను ఆహార పదార్థాలను, పరిశీలించరు. ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ పాత్రలో భద్రపరచాలని వాటిపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని కస్తూర్బా గాంధీ వార్డెన్ కు విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని కాలం చెల్లిన పదార్థాలు నియమించకూడదని సూచించారు. పాడైపోయిన కూరగాయలతో పాటు కాలం చెల్లిన ఆహార పదార్థాలను విద్యార్థులకు అందించకూడదని, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం ఎమ్మార్పీ సంపత్ ఉపాధ్యాయ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కరీంనగర్ నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన విజయోత్సవాలు

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7)**

ప్రజా పాలన ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు ల్లో భాగంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన విజయోత్సవ సమావేశాన్ని డిసిసి కార్యాలయం (ఇందిరా గార్డెన్స్) లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా నియమితులైన మాజీ మంత్రివర్యులు ఎ.ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు...




# వెలమలను దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలి

**డివిజన్ వెలమ సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు**

**దిష్టిబొమ్మ దగ్ధం,నల్ల బ్యాడ్జీలతో నిరసన.**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అకారణంగా వెలమ కులాన్ని దూషిస్తూ కించపరుస్తూ నాన రకాలుగా మాట్లాడటాన్ని నిరసిస్తూ హుజురాబాద్ డివిజన్ వెలమ సంఘం ఆధ్వర్యంలో హుజురాబాద్,ఎలకతుర్తి, కమలాపూర్ మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసి పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేశారు. ముందుగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు.శంకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్,తాసిల్దార్ కనుకయ్యలకు ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ వెలమ కులాన్ని దుర్భాషలాడుతూ దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని హుజురాబాద్ వెలమ సంఘం నాయకుల డిమాండ్ చేశారు. శంకర్ దూషించడానికి నిరసిస్తూ వెలమ కులానికి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఆయనపై చర్యలు తీసుకునేలా చూడాలని లేదంటే తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి తమతో పాటు ఉద్యమానికి సిద్ధం కావాలని వెలమ సంఘం నాయకులు సూచించారు. ఎవరైనా మరోసారి వెలమ కులాన్ని గాని వెలమ సంఘం నాయకులను గానీ దూషించినట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ సంఘం ఈసీ సభ్యురాలు బొంత గోమతి,హుజురాబాద్ డివిజన్ వెలమ సంఘం అధ్యక్షుడు పంబిడి జగన్మోహన్ రావు,ఉపాధ్యక్షుడు పుల్లూరి ప్రభాకర్ రావు, కార్యదర్శి సాగి రామ్ భద్రరావు, కళ్లెపు మోహన్ రావు, వర్ధినేని రవీందర్ రావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, కళ్లెపు రాఘవరావు, గుజ్జ మలహాల్ రావు, జనగామ రాజేశ్వరరావు,పొన్నగంటి శ్రావణ్ రావు, కన్వీనర్ కళ్లెపు సుధాకర్ రావు,నామ శ్రీనివాసరావు,మాసాడి ముత్యంరావు, మాసాడి బాపూరావు,సాగి వీరభద్రరావు,బొంత మాధవరావు తక్కల్లపల్లి వెంకట్రావు ,దేవేందర్ రావు,కే రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## రాయికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్ .డిసెంబర్ 7.**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, శనివారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండల వెలమ సంఘం కోశాధికారి దుగ్యాల రమాపతి రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు రాయికల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాయికల్ పట్టణ మండల వెలమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఇందులో సంఘం సభ్యులు జకీలేటి హరీష్ రావు, సంతోష్ రావు ,రవీందర్ రావు,రాజశేఖర్ రావు, సతీష్ రావు, యాచమనేని శ్రీనివాస్ రావు, సాగర్ రావు, లక్ష్మణరావు, రత్నాకర్ రావు, వేణు రావు, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం..

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా ఈ రోజు తేది: 07.12.2024 నాడు జిల్లా పోలీసు కార్యాలయం, సంగారెడ్డి నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు పోలీసు శాఖ వినియోగిస్తున్న వివిధ రకాల ఆయుధాల పని తీరును గురించి, ఏ ఆయుధాలను ఎలాంటి పరిస్థితులలో వినియోగించడం జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మోరర్ రాములు యాదవ్ ఎ.ఆర్.ఎస్ఐ, రమేష్ హెడ్ కానిస్టేబుల్, శివ కానిస్టేబుల్ మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.






# కర్ణాకర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**తెలుగు వెలుగు న్యూస్ పెబ్బేరు**

బిఆర్ఎస్ యువ నాయకుడు కరుణాకర్ నాయుడు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే.దీంతో బి ఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామం శనివారం ఉదయం కర్ణాకర్ నాయుడు నివాసంలో కుటుంబ సభ్యులను పరా మర్శించారు. చిన్నవయసులోని చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని కర్ణాకర్ నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాకర్ నాయుడు కుటుంబంలో విషాద నెలకొనడంతో తమను ఎంతోగానో కలిచి వేసిందని అన్నారు.బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు,మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి,బి ఆర్ ఎస్ నాయకులు మద్దిలేటి, రవికుమార్,రఘుపతి రెడ్డి వెంకటేష్, రాజశేఖర్, సాయినాథ్, సోప్పరి బీచుపల్లి,అంజి, గుణసాగర్, భాస్కర్ శ్రీనివాసులు మన్యం, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలలో ఆటలాడుతూ అస్వస్థతకు గురై మృతి చెందిన విద్యార్థి

విద్యార్థి ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన
ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులు
పాఠశాల
ఉపాధ్యాయులతో మాట్లాడి
మృతికి గల కారణాలను తెలుసుకున్న ఎమ్మెల్యే
పూర్తిస్థాయిలో విచారణ చేసి కుటుంబానికి
ప్రభుత్వం తరఫున
అండగా నిలబడాలని
అధికారులను
ఆదేశించిన ఎమ్మెల్యే
బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని
భరోసా కల్పించిన ఎమ్మెల్యే

**వనపర్తి డిసెంబర్ 7 తెలుగు వెలుగు న్యూస్,**

పెద్దమందడి మండలం కేంద్రంలో బలిజపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో ఆటలాడుతూ అస్వస్థతకు గురై మృతి చెందిన విద్యార్థి సాయి పుతిన్ కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దమందడి మండలం బలిజపల్లి- జంగమయ్యపల్లి జంట గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయి పుత్తిన్ అనే విద్యార్థి పాఠశాలలో నిర్వహించిన ఆట పోటీలలో పాల్గొని ఆటలాడుతూ అస్వస్థతకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు తమ కుమారుడు అస్వస్థకు గురయ్యాడని ముందరి తండా కు చెందిన తల్లిదండ్రులు నీలమ్మ, రవి కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తల్లి నీలమ్మ వెంటనే పాఠశాలకు వెళ్లి తన కుమారుడితో మాట్లాడింది. తనకు ఏం కాలేదని ఆట ఆడిన సమయంలో కాస్త కళ్ళు తిరిగినట్లుగా ఉందని ఇప్పుడు బాగానే ఉన్నానని కుమారుడు తల్లితో చెప్పి నువ్వు ఇంటికి వెళ్ళు అనడంతో తల్లిని తిరిగి ఇంటికి వెళ్ళిపోయింది. అనంతరం విద్యార్థులు కలిసి భోజనం చేసిన సాయి పుతిన్ మళ్లీ తోటి విద్యార్థులు కలిసి ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోయాడు దాంతో



అక్కడి ఉపాధ్యాయులు హుటాహుటిన విద్యార్థిని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో విద్యార్థికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు. వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులు ఆర్డిఓ. ఎమ్ఆర్ఓ ఎస్ఐ డి ఎమ్ హెచ్ ఒ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థి మృతిపట్ల పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడేలా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వారికి ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల నిర్ణయం ప్రకారమే తుది నిర్ణయం తీసుకోబడుతుందని ఇందులో ఎవరి బలవంతపు నిర్ణయాలు ఉండకూడదని మీరు మీ నిర్ణయాన్ని స్వేచ్ఛగా చెప్ప వచ్చునని ఎమ్మెల్యే వారికి సూచించారు.

మీకు ఎలాంటి సమస్య ఉన్న 24 గంటలు నేను అందుబాటులో ఉంటానని కుటుంబానికి సైతం అన్ని విధాల తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.

# ప్రజల అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించిన బచ్చురామ్

ఆల్ ఇండియా అసోసియేషన్ వారు
డాక్టరేట్ అవార్డును
అందజేసిన
ప్రజలు సమస్యలపై పిలిస్తే పలికే ప్రజా నాయకుడు
బచ్చు రామ్
పట్టణములో వివిధ సమస్యలపై ముందుండి
ప్రజలకు పోరాటం
యోధుడు బచ్చు రామ్

**వనపర్తి డిసెంబర్ 7 తెలుగు వెలుగు న్యూస్**

ఆర్యవైశ్య వనపర్తి ముద్దుబిడ్డ బచ్చు రాము తమిళనాడు ఊటీలో యూనిటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ డాక్టరేట్ అందజేసిన వనపర్తి పట్టణంలో ప్రజల హృదయాలను సంపాదించుకున్న బచ్చు రాము ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు దగ్గరగా హృదయంతో మాట్లాడుతూ వారికి ఏమి అవసరం ఉన్నా ఒక్కసారి ఫోన్ చేస్తే చాలు నేనున్నా వస్తున్న అంటూ సమస్య తీరేవరకు వెంబడి ఉండి పరిష్కారం చేస్తారు బచ్చు రాము వనపర్తి పట్టణ ప్రజలకు వనపర్తి బచ్చు రాము కి ఆల్ ఇండియా అసోసియేషన్ వారు డాక్టరేట్




అవార్డు 19 రాష్ట్రాల్లో కలిపి ఊటీలో అందజేశారు. వనపర్తి పట్టణ ప్రజలందరూ డాక్టరేట్ పట్టా రావడంతో హర్షిస్తున్నారు వనపర్తిని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని దాదాపు ప్రతి అమావాస్యకు నాలుగైదు సార్లు ప్రజలకు మరియు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగింది1) 2004 లో బిజెపి పార్టీకి ఎంపీ జితేందర్ రెడ్డి కి టికెట్ ఇవ్వనందుకు బిజెపి కెల్లి కచ్చితంగా ఇవ్వాలని ప్రాణ త్యాగం చేశారు 2016లో రాష్ట్ర అధ్యక్షుడు బిజెపి కిషన్ రెడ్డి చేతుల మీదుగా వనపర్తి మున్సిపల్ కార్మికులకు ఉచితంగా బట్టలు దాదాపు 250 మందికి మున్సిపల్ కార్మికు లకు సిబ్బందికి దాదాపు 30 నుండి 50 మందికి హోంగార్డ్స్ కు హెల్మెట్లు అందజేశారు. కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు తొమ్మిది రోజులు కరోనా




సమయంలో ఉచితంగా పోలీసు సిబ్బందికి మున్సిపల్ కార్మికులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన పేద ప్రజలకు భోజనాలు కానీ టిఫిన్ కానీ పెట్టారు బిజెపి పార్టీలో ప్రచార కార్యదర్శి నుండి వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగా 2023 ఎన్నిక అయినా అప్పటినుంచి నిరంతరం ప్రజల కొరకు పోరాటం సాగిస్తున్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ బస్టాండులో మహిళలకు సులబ్ కాంప్లెక్స్ కట్టడానికి వనపర్తి డిఎం కి మహబూబ్‌నగర్ డిఎం కి హైదరాబాద్ ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ కి వనపర్తి సమస్యలపై వినతి పత్రం అందజేశారు అప్పటినుండి వనపర్తి ఆర్టీసీపై మహిళలకు కాంప్లెక్స్ పాత బస్టాండ్ అభివృద్ధిలకు త్వరగా తయారు చేసినారు ఒకరోజు దీక్ష చేపట్టారు గుడికి దారి ఏర్పాటు చేయడంలో అహర్నిశలు మెకానిక్ శ్రీనన్నతో కలిసి పనిచేశారు మున్సిపాలిటీ సిబ్బందికి జీతాల విషయంలో దీక్ష చేపట్టారు విధంగా హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం ఇవ్వాలని తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన సదుపాయం ప్రజలకు అందించాలని డాక్టర్ బంగారయ్య ని కోరడం జరిగింది గత 9 సంవత్సరాలుగా రేషన్ డీలర్ల అధ్యక్షునిగా ఎన్నో పోరాటాలు చేసి 70 రూపాయలు ఉన్న కమిషన్ 140 రూపాయల కమిషన్ సాధించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రభుత్వానికి నివేదికలు అందించారు. 140 రూపాయలు క్వింటాల్కు సాధించారు ఈ విధంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము బిజెపి ఈ విధంగా వనపర్తి లో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని సంవత్సర కాలంలో ఎమ్మెల్యే ఎలక్షన్లో ఎంపీ ఎలక్షన్లో వనపర్తిని చరిత్ర సృష్టించారు 17వేల ఓట్ల పైచిలుకు ఎంతో పట్టుదలతో ప్రజలను అవగాహన కల్పించిన ఆర్యవైశ్యులతో ప్రేమతో ఓట్లతో సాధించారు. వనపర్తి బిజెపి పార్టీ పిలుపుమేరకు సభ్యత్వాలు 10000 దాటిన ఘనత వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము కి సాధించారు. పట్టణ ప్రజల మీద సమస్యల పైన పోరాడుతూ ఉంటుండా అని చెప్పి హామీ ఇచ్చారు.

# రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలంలోని చెంది గ్రామంలో రెండు బాధిత కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆర్థిక సహాయం చెంది గ్రామానికి చెందిన నిజ్జని శ్రీకాంత్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న పులిమామిడి నవీన్ గుప్త బాధిత కుటుంబానికి తనవంతు సహాయంగా తన స్వంత డబ్బులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఇదే గ్రామానికి చెందిన నిజ్జని చంద్రయ్య గత కొన్నిరోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న నవీన్ గుప్త బాధిత కుటుంబానికి ఆర్థిక సహకారంగా తన స్వంత డబ్బులు 5 వేల రూపాయల సాయమందించడం జరిగినది. ఈసందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకోవడంలోనే సంతృప్తి ఉందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానూరి నారగౌడ్, డైరెక్టర్ బల్వంతరెడ్డి, వెంకటరెడ్డి, సతీష్ గౌడ్, ఇసారపు రాజు గౌడ్, సతీష్ గౌడ్, భూపాల్ రెడ్డి, కరుణాకర్, రఘుపతి గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# రామాలయం ఆలయం వద్ద బాత్రూంల నిర్మాణానికి విరాళం అందజేత

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండల కేంద్రంలోని రాములవారి గుడి ఆలయ వద్ద అయ్యప్ప స్వామి లకు ఇబ్బంది కలవకుండా బాత్రూం లకు మరియు పైకప్పు రేకుల కోసం ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధులనుండి 75000 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, పంబాల సంతోష్, మరియు పి ఎం జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన నేరన్యాయ చట్టాలపై పోలీస్ అధికారులకు,సిబ్బందికి నిరంతర అవగాహన కార్యక్రమాలు

## నూతన చట్టాల ద్వారా మరింత వేగంగా కేసుల దర్యాప్తు. బాధితులకు సత్వర న్యాయం అడిషనల్ ఎస్పీ ఆర్. ప్రభాకర రావు

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 07**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్త చట్టాల పై పోలీస్ అధికారులకు, పోలీస్ స్టేషన్ ల రైటర్లకు, సీసీటీఎన్ఎస్ రైటర్లకు, కోర్టు డ్యూటీ అధికారులకు న్యాయ నిపుణులు ఎస్సీ ఎస్టీ కోర్టు అదిలాబాద్ పీపీ రమణారెడ్డి, అసిఫాబాద్ డిస్టిక్ కోర్ట్ పి పి జగన్మోహన్ రావు , పోక్సో కోర్ట్ అసిఫాబాద్ పీపీ జి వి ఎస్ ప్రసాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు నూతన చట్టాల మీద అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుక వచ్చిన నూతన నేర న్యాయ చట్టాలు-2023 ద్వారా దర్యాప్తు వేగవంతంగా చేయడం తో పాటు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది.కావున నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు మరియు విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు అందరు సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగహన కలిగి ఉండాలనీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వచ్చాయని, ప్రజలకి మరింత సమర్ధవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం నూతన చట్టాలలో కల్పించబడిందని అన్నారు.జిల్లా లోని అధికారులు మరియు సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండేందుకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందనీ అయినప్పటికీ న్యాయ నిపుణుల చేత అవసరమైనప్పుడు ఒరియెంటేషన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు.నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. నూతన సెక్షన్లను ప్రతి ఒక్కరూ కూలంకషంగా నేర్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలుగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షల విధింపు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు పలు అంశాలను ఈ నూతన నేరన్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, రైటర్స్ నూతన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే





క్రమం లో జాగ్రత్తగా ఉంటూ ఒకటికి రెండు సార్లు విశ్లేశించుకుంటూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు.అనంతరం పి పి రమణారెడ్డి కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు,సిబ్బందికి వివరించడం తో పాటు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కేసుల కన్వెన్షన్ లో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ఏదైనా కేసులో కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం మొదలు విచారణ మరియు కన్వెన్షన్ అయ్యేవరకు పోలీసుల పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా నూతన చట్టాల ప్రకారం ఏదైనా కేసు విచారణలో కోర్టులో ఎదురైతున్న వివిధ సమస్యలను పోలీసు అధికారులకు వివరించి వాటిని నివృత్తి చేయడంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా ఎన్ డి పి ఎస్ చట్టం గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ డీఎస్పీ కరుణాకర్ సిఐ లు బుద్ధ స్వామి, శ్రీనివాస్ , సత్యనారాయణ, ఆర్ ఐ అడ్మిన్ పెద్దయ్య, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, స్టేషన్ రైటర్ లు , సిసిటిఎన్ఎస్ రైటర్స్ లు, కోర్టు డ్యూటీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి

## ఏడాదైనా వివిధ శాఖలను పూర్తి చేయకపోవడం విడ్డూరం?

## సమాన పరిపాలనలో జరగాలంటే అన్ని శాఖలు బాధ్యులు ఉండాలి

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ

**( తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 7)**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రగతి ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రగతి మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,ఎర్రబెల్లి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర కృపతో ప్రజలు సల్లంగా ఉండాలి

## సంగమేశ్వర మందిరంలో సుబ్రహ్మణ్య షష్టి పూజలు

## ఉత్సవ విగ్రహ పల్లకి సేవ...

## ఆలయ కమిటీ భజన భక్త బృందం..

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిది , సదాశివపేట డిసెంబర్ 7**

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కృపతో ప్రజలందరూ చల్లంగుండాలని ఆలయ పూజారులు జిటీ మోహన్రావు. శంకర్రావు.బి.ఎన్.నారాయణరావులుఅన్నారు. శనివారం నాడు షష్టిని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీమాధవానంద సరస్వతి స్వామి వారి దివ్య అనుగ్రహంచే మందిరంలో ఉదయం 9 గంటలకు స్వామివారికి నానావిధ ద్రవ్యాల చేత అభిషేకము మరియు భస్మాభిషేకము. ప్రత్యేక పూజలునిర్వహించారు.తదనంతరము మందిర ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలచే పల్లకి సేవ. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ. కొల్చినవారికి కొండంత దేవుడన్న చందంగా సుబ్రహ్మణ్య స్వామి కి ఏడు మంగళవారాలు నియమ నిష్ఠలతో స్వామివారిని కొలిచి పూజలు నిర్వహిస్తే వివాహం కాని వారికి వివాహం. పెళ్లయిన వారికి పుడతారని. అదేవిధంగా మంచి ఆరోగ్యం సిరి సంపదలు కలుగుతాయని నమ్మకం. కొల్చిన వారికి కొండంత స్వామి అని సుబ్రహ్మణ్య స్వామి కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ భజన భక్త బృందం. కౌన్సిలర్ఆకుల శివకుమార్. మారేపల్లి శివకుమార్. మునిగి మల్లేశం. సుధాకర్. రామ్ రెడ్డి. పరమేశ్వర్. రుద్రప్ప. సుబ్రహ్మణ్యం. మణికంఠ. తదితర భక్త బృందం ఫోటో రైట్అప్. సుబ్రహ్మణ్య స్వామిషష్టిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజారి బి.ఎన్.నారాయణరావు



# విద్యుత్ కు అంతరాయం

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 7 మంచిర్యాల జిల్లా**

బెల్లంపల్లి విద్యుత్ డివిజన్ విద్యుత్ వినియోగదారులకు గమనిక 08.12.2024 ఆదివారము రోజున 132/33 కె.వి సబ్ స్టేషన్ లో పాత కండక్టర్ తీసి వేసి కొత్తది మార్చుట సందర్భంగా ఉదయం 7 గం ల నుండి సాయంత్రం 7 గం ల వరకు మధ్య మధ్య లో కరెంట్ అంతరాయం జరుగుతోంది కావున బెల్లంపల్లి, తాండూరు, భీమిని నేనెల. కాసిపేట వేమున పల్లి మండలాల పరిధిలోని వినియోగదారులు సహకరించగలరని డి ఈ బెల్లంపల్లి టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రకటనలో తెలిపారు .



# 8 మందికి వారం రోజులు జైలు శిక్ష మరియు 10 మందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాలని మందుబాబులకు శిక్ష

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 7**

మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి .సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారిని ఈ రోజు అనగా ది 07.12.2024 రోజున కోర్ట్ లో హాజరుపర్చగా అడిషనల్ జె ఎఫ్ సి ఎం కె. నిరోషా 8 మందికి వారం రోజులు జైలు శిక్ష మరియు 10 మందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాల్సిందిగా శిక్షా విధించారు. కావునా వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాల్సిందిగా సూచించారు బి సత్యనారాయణ మంచిర్యాల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రకటనలో తెలిపారు



# శైలజ కుటుంబాన్ని పరమర్శించిన

## మాజీ జడ్పీటిసి డాక్టర్ అజయ్ కుమార్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 07**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలంలో మాజీ జడ్పీటిసి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్వి గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గత నెలలో ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరిగి శైలజ అనే విద్యార్థి హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెంది దాదాపుగా 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కూడా ప్రభుత్వము ఫుడ్ పాయిజన్ కి గల కారణాలు బహిర్గతం చేయకపోవడం ప్రభుత్వము యొక్క చేతగాని తనం స్పష్టం కనిపిస్తుంది అయినప్పటికీ కూడా ఆ చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ఇంత వరకు కూడా ఆర్థిక సహాయం చేయకపోవడం సిగ్గు చేటు అన్ని ఇప్పటికైన ప్రభుత్వము స్పందించి విద్యార్థి కుటుంబానికి 50లక్షల రూపాయల ఎక్స్ గ్రెసియా తో పాటు కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం మరియు ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలనీ జిల్లా ఇన్చార్జి యండి ముస్తఫా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయూబ్ ఐటీడీఏ మాజీ డైరెక్టర్ సోయం భీంరావు, ఓయూ టిఆర్ఎస్వి నాయకులు రాజ్ కుమార్ నరేందర్ అరుణ్ కుమార్ కృష్ణ టీఆర్ఎస్ మండల నాయకులు రాకేష్ వినోద్ కృష్ణ వాసు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు మెటీరియల్ పంపిణి

## అంగన్వాడీల బలోపేతం పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## -ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి డిసెంబర్ 7 తెలుగు వెలుగు న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలో వనపర్తి జిల్లా పరిధిలోని 364 అంగన్వాడి కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు, టేబుల్స్, విద్యార్థులకు పాఠశాల దుస్తులు ఇలాంటి సమస్య లేకుండా ముందస్తుగానే అందజేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి మండలం కందిరీగ తండాలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అంగన్వాడి మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు, దుస్తువులు పాఠ్య పుస్తకాలు కేంద్రానికి టేబుల్స్ న్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ లను బలోపేతం చేస్తున్నామని గ్రామీణ స్థాయిలోనే జాతీయస్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని,ఈ కార్యచరణ ఫలితమే ప్రతి మండలంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ హాజీరా, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 7**

మంచిర్యాల జిల్లా తాండూర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోతున్న 60 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుని చనిపోయిన ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర నాన్ పొలిటికల్ జేఏసీ ఇచ్చిన బందు పిలుపులో తాండూర్ మండల్ ఆటో కార్మికులు అందరూ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాండూర్ మండల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్లకు నెలకు 15000 వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలని మరియు 1000 కోట్ల రూపాయలతో ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఆటో కార్మికుని ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి హబీబ్ పాషా ఉపాధ్యక్షుడు చాంద్ ఖాన్ ప్రధాన కార్యదర్శి కొత్త శంకర్ సహాయ కార్యదర్శి పల్లె వెంకటేష్ కోశాధికారులు ఒరగంటి శుభాకర్ రఫీ ఖాన్ సలహాదారులు విద్యాసాగర్ టౌన్ అధ్యక్షులు వాసాల సాయి రేచిని అధ్యక్షులు రామకృష్ణ ఉపాధ్యక్షులు వి జపతి సతీష్, మండల ఆటో కార్మికులందరూ పాల్గొన్నారు.



# సైన్సు ప్రదర్శనలో మెరిసిన కృష్ణవేణి కుసుమం

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 7.**

జగిత్యాల లోని ఓల్డ్ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో రాయికల్ పట్టణానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ఆర్గానిక్ ఫార్మింగ్ విభాగంలో మొదటి బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈ విద్యార్థిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,జిల్లా విద్యాధికారి రాము మెమెంటో మరియు ప్రశంసా పత్రం అందించి ప్రశంసించారు. మరియు ఇందులో పాల్గొన్న బి. మని చరణ్,9వ తరగతి , ఎం.సాహిత్య 6వ తరగతి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ విజయం సాధించిన విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ %జీ% తిరుపతి రావు , ప్రిన్సిపాల్ జే వేణుగోపాల్ రావు, మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.




# నిరుపేదకు కుటుంబానికి వివాహ ఖర్చులను అందించిన నాజ్ ఫౌండేషన్

**నాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**కష్టాల్లో వున్నా వారిని చేయూత ఇవ్వటమే నాజ్ ఫౌండేషన్ లక్ష్యం**

**నాజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ సాదిక్**

**తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో మంచిర్యాల జిల్లా, డిసెంబర్ 7,**

క్యాతన్పల్లి మున్సిపాలిటీ 21వ వార్డు భగత్ సింగ్ నగర్ కు చెందిన నిరుపేద కుటుంబమైన మణెమ్మ కుమార్తె శ్రీలేఖ వివాహం ఈ నెల 8వ తేదీన ఉన్నందున వివాహా ఖర్చులకి వారికి ఇబ్బందిగా ఉందనీ స్థానికులు నాజ్ ఫౌండేషన్. ట్రస్ కి సమాచారం ఇవ్వడం జరిగింది... దాతల దృష్టికి తీసుకువెళ్లడంతో డోనేషన్స్ ద్వారా వచ్చిన డ్రెస్సింగ్ టేబుల్ ఇవ్వడం జరిగింద నాజ్ ఫౌండేషన్. అధ్యక్షులు ఎండీ సాదిక్ మరియు పెయింటింగ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సదానందం మరియు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రెసిడెంట్ లాడెన్ , ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది... ఇప్పటి వరకు దాతల సహకారం తో అనేక సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందనీ రానున్న రోజుల్లో కూడా కష్టాలల్లో ఉన్న వారికి నాజ్ ఫౌండేషన్. ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు కోనసాగిస్తమనీ అధ్యక్షుడు మహ్మద్ సాదిక్ ప్రకటనలో పేర్కొనడం జరిగింది.




# స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల ముప్పైలక్షల విలువైన చెక్కును అందించిన ఎమ్మెల్యే జారె......

**అన్నపురెడ్డిపల్లి డిసెంబరు 7 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

ప్రజా విజయోత్సవాలలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి శ్రీ సాయి బాలాజీ మండల మహిళా సమైక్య స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రెండు కోట్ల ముప్పై లక్షల విలువైన చెక్కులను అందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు.అనంతరం మండలంలోని శాంతినగర్, ఎర్రగుంట, రాజాపురం గ్రామాలలో స్వయం సహాయక సంఘాలకు పది లక్షలతో మంజూరైన పలు యూనిట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధికారులు, కార్యకర్తలు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు..







# సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 15 నాడు సెలవు దినంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలి

**బంజారా సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం**

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ డిసెంబర్ 07**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో శనివారం బంజారా సేవాలాల్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ , మెదక్ జిల్లా ఉమ్మడి బంజారా సేవాలాల్ సంఘ సమాచార కార్యదర్శి రాజు నాయక్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జన్మించి ఫిబ్రవరి 15 నాటికి 286 వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఫిబ్రవరి 15వ తేదీన సెలవు ప్రకటించాలన్నారు. భారత దేశంలో 15 కోట్ల పై చిలుకు గిరిజన లంబాడా భారతీయులు ఉన్నారని చెప్పారు.పూజించబడే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీన సెలవుదినం ప్రకటించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశ స్వతంత్రం కోసం మొగులాయిలతో పోరాడి ధర్మం కోసం గిరిజన లంబాడా జాతి కోసం తన యావత్ జీవితాన్ని అంకితం చేసిన మహానుభావులు సేవలాల్ మహారాజ్ తన దగ్గర ఉన్నటువంటి 3755 ఆవులను మేపుతూ హైదరాబాద్ సంస్థానంలో బంజారాహిల్స్ లకిడికాపూల్ మహారాజ్ గంజ్ వంటి ప్రాంతాన్ని పరిపాలించి అక్కడ ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా తన లంబాడా గిరిజన జాతి కోసం పనిచేసిన మహానుభావులు అని అన్నారు. అదేవిధంగా గోల్కొండ కోటలో ఉన్నటువంటి తొమ్మిదో దర్వాజా పేరు బంజారా దర్వాజా అని పిలువబడే ఆ దర్వాజా సేవలాల్ మహారాజ్ చేసిన కృషి ఫలితమే సేవలాల్ మహారాజ్ తన జాతి ధర్మం కోసం జీవితాన్ని అంకితం చేయడం జరిగిందని తెలిపారు. కనుక వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 15 నాడు సేవలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలి ఏలాంటి ఆప్షనల్ హాలిడే కాకుండా సెలవు దినమే ఉండాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గిరిజన లంబాడా నాయకులంతా ఉద్యమాలు నిర్వహించి సెలవు దినం కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన లంబాడా నాయకులు రవీందర్ నాయక్ ,లక్ష్మణ్ చౌహాన్, రెడ్య నాయక్ , లంబాడా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు సురేష్, విట్టల్ నాయక్, సురేష్ నాయక్,దాసు నాయక్, తదితరులు ఉన్నారు.



# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని సందర్శించిన

**-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన కోరికలను తీర్చాలి.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 7 తెలుగు వెలుగు న్యూస్**

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు నిన్నటి నుండి తమ డిమాండ్స్ నేరవేర్చాలని చేస్తున్న రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించిన ప్రసంగించారు.భావితరాలకు బంగారు బాటలు వేసే విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు కనీస ఉద్యోగ భద్రత లేకుండా జీవితములో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. దాదాపు 19600మంది ఉద్యోగులు పాఠశాల విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వారి న్యాయమైన డిమాండ్స్ నేరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నిరంజన్ రెడ్డి తో మాట్లాడుతూ మాపై ప్రేమతో శిబిరాన్ని సందర్శించి మాకు సంఘీభావం తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.తమ న్యాయమైన డిమాండ్స్. సమగ్ర శిక్షా ఉద్యోగులందరనీ రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 20లక్షల సౌకర్యం కల్పించాలని,ఆరోగ్య భీమా 10లక్షలు ఇవ్వాలని, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు పదవి విరమణ సందర్భంగా బెనిఫిట్స్ క్రింద 20లక్షలు ఇవ్వాలని ప్రభుత్వ విద్యాశాఖలో వెయిటేజి ఇవ్వాలని పిటిఐ లకు 12నెలల జీతం ఇవ్వాలని చేస్తున్నా మా భవిష్యత్తు పోరాటానికి మద్దతు ఇవ్వాలని విజప్తి చేశారు.




# మహిళాను ఆర్థిక స్వావలాంబననే కాంగ్రెస్ ద్యేయం

**మహిళలను ఐదేళ్లలో కోటి మంది కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 7 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి మండలం నాచహల్లి గ్రామంలో నూతన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మహిళా ఆర్థిక స్వావలంబననే పరమావధిగా ముందుకెళుతుందని ఎమ్మెల్యే అన్నారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ మహిళా సమాఖ్య భవనాన్ని మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఈ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుడు రాజేష్ ను సన్మాణించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలుగు వెలుగు డిసెంబర్ 7 ఆదిలాబాద్ జిల్లా బ్యూరో**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ పాఠశాల విధులు నిర్వహిస్తున్న వడ్లురి రాజేష్ వాంకిడి మండల కేంద్రం నికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు వడ్లూరి రాజేష్ నీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు సన్మానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమాల్పూరీ సుధాకర్ మాట్లాడుతూ రాజేష్ సార్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉపాధ్యయ వృత్తి ఎంతో వియవంతంగా నిర్వహిస్తూ వాంకిడి మంచి పేరు తేవడం జరుగు తుందని కొనియాడారు.విద్యార్థులకు కొత్త కొత్త విధానాలను,సాంకేతి పరిజ్ఞానాన్ని జోడించి చదువు చెప్పడం వల్ల మంచి పేరు తెచ్చు కొనన్నారని భారతీయ బౌద్ద మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్లర్ అన్నారు.ఈ కార్యక్రమం చైర్మన్ గాదె అవినాష్,రిటైర్డ్ ఉపాధ్యాయు సంభయ్య,సీనియర్ సిటిజన్ రామగిరి పురుషోత్తం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నూలే నారాయణ,మాజీ సింగల్ విండో ఛైర్మెన్ దాదాజి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నరు.




# ఈ రోడ్ల మీద పోవుడెట్ల, వచ్చుడేట్ల!

**అధ్వానంగా మారిన రోడ్లు**

**నానా తిప్పలు పడుతున్న వాహనదారులు**

**తెలుగు వెలుగు న్యూస్ పెబ్బేరు**

పెబ్బేరు మున్సిపాలిటీలో కేంద్రంలో పెబ్బేరు నుంచి వనపర్తికి వెళ్ళరోడ్డు అధ్వానంగా మారాయి. ఏండ్లు తరబడి రిపేర్లు చేయకపోవడంతో అక్కడక్కడైనా లీకేజీలకు డ్రైనేజీ లేక మురికి నీరు రోడ్లపైకి రావడం పూర్తిగా డ్యామేజ్ అయ్యాయి.కంకర తేలి,గుంతలు పడి,నీరు నిలిచి,బురదమయంగా తయారయ్యాయి.దీంతో వాహనాల రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొని వాహనదారులు నానా తిప్పలు పడుతున్నారు. ఏండ్లు గడుస్తున్నా రోడ్లు బాగు చేయకపోగా కనీసం రిపేర్లు కూడా చేపట్టకపోవడం పై మున్సిపాలిటీ ప్రజలు మండిపడుతున్నారు. పెబ్బేరు నుంచి వనపర్తికి వనపర్తి నుంచి పెబ్బేరుకు ప్రతి రోజు వందల కొంది పెద్దపెద్ద వాహనాలు టన్నులకొద్ది లోడింగ్ తో రాకపోకలు నడుస్తున్న ఈ రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది,కాలినడకతో నడుస్తూ వెళుతున్న వారిపై ప్రమాదం పొంచిఉన్నా.. అధికారులు పట్టించుకోకపోవడంలో మర్మమేమిటో..సుమారు 300 వందల మీటర్ల రోడ్డుపై అధిక సంఖ్యలో గుంతలు ఏర్పడ్డాయి.దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రద్దీగా ఉండే ఈ రోడ్డుమీద రోజు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతాయి.అయినా అధికారులుపట్టించుకోవడం లేదు.



# చేనేత కార్మికుల ఉపాధికి ప్రత్యేక కార్యాచరణ

## సిరిసిల్ల ప్రజాపాలన ప్రజా విజయోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్7**

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ఆయన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లతో కలిసి పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నేతన్నలందరికీ పని కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే వారికి పని కల్పించేందుకు ప్రత్యేక ఆర్డర్లు ఇస్తున్నదన్నారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు చీరలు అందించే ఆర్డర్ ను కూడా నేతన్నలకు ఇస్తున్నదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో చేనేత కార్మికుల చేతినిండా పని కల్పించడం జరుగుతుంద న్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల చేనేత రంగం సంక్షోభంలోకి కూరుపోయిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగానికి గత వైభవాన్ని తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నదని ఎమ్మెల్యే సత్యనారాయణ తెలిపారు.

**ఎస్పీ కార్యాలయంలో...**

రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ డే వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయుధాల ప్రదర్శనను తిలకించి ఆయుధాన్ని పరీక్షించారు.

**పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో...**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో 4 కోట్ల రూపాయలతో దివ్యంగులు, ట్రాన్స్ జెండర్లు, మహిళలకు స్వయం ఉపాధి



కల్పించడానికి ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొన్నారు..కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కళా చక్రపాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, చేనేత జౌళి శాఖ అధికారులు,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన చాకరిమెట్ల ఆలయం

## ఆలయ పౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో

## స్వామివారికి ప్రత్యేక పూజలు..

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల దేవాలయం శనివారాన్ని పురస్కరించుకొని అంజన్న నామస్మరణతో చాకరిమెట్ల ఆలయం భక్తులతో కిటకిటలాడింది. చాకరిమెట్ల స్వయంభూ శ్రీసహకార ఆంజనేయస్వామి క్షేత్రానికి ఉమ్మడి మెదక్ జిల్లాలతో పాటుగా జంట నగరాలు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన స్వామివారి భక్తులు దేవాలయంలో ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పౌండర్ చైర్మన్ భాస్కరరాయని ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో భక్తులు ఆంజనేయస్వామికీ అభిషేకం, అర్చన, మన్యాసుక్త పారాయణం, బిల్వ దళర్చన, ఆకుపూజా, పంచామృతాలతో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం, పూజల అనంతరం అర్చకులు భక్తులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలోని సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించి, స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ పౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్తు శర్మ, అర్చకులు శ్రీవత్సవ శర్మ, శ్రీహర్షశర్మ, చరణ్ శర్మ, దేవిశ్రీ ప్రసాద్ శర్మ, ప్రభురాజశర్మలతో పాటు స్వామివారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా నమోదు చేయించుకోవాలి.

## జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట.మధు సూదన్.

**కొడిమ్యాల:డిసెంబర్ 7(తెలుగు వెలుగు).**

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అక్టోబర్ 15 నుంచి జనవరి 15 వరకు.. కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన పథకాలు గ్రామ స్థాయిలో నమోదు చేస్తున్న తరుణంలో శనివారం రోజున కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి,ఏదేని బ్యాంక్ లేదా పోస్టాఫీసులో ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈయొక్క భీమా నమోదు చేయించుకోవాలని సూచించారు.గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ నమోదు చేయించడం జరిగింది. కార్యక్రమంలో సిఎఫ్ ఎల్ కౌన్సిలర్లు శంకర్,నరేష్,బిసి పాయింట్ నిర్వాహకులు మురళి, వివిధ మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ అప్పాల అశోక్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన

## "పి ఆర్ టి యు"నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7**

మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ అప్పాల అశోక్ కుమార్ తండ్రి అప్పాల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం అప్పాల అశోక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన.,కరీంనగర్ నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ నియోజకవర్గం "పి ఆర్ టి యు"ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవరెడ్డి,ప్రస్తుత కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఐలేని కరుణాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి జయపాల్ రెడ్డి, సైదాపూర్ మండల అధ్యక్షులు సహోదరు,ప్రధాన కార్యదర్శి రమేష్,వివిధ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సతీష్ విజయ్, కిరణ్, శ్రీనివాస్, మట్టెడ ప్రకాష్ తదితరులు అప్పల అశోక్ కుమార్ తండ్రి అప్పల రాములు,చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.






# క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి.

## ఎస్సై సందీప్ కుమార్,ఎంఈఓ శ్రీనివాస్.

**కొడిమ్యాల:డిసెంబర్ 7(తెలుగు వెలుగు).**

ఉత్సాహంగా ప్రారంభమైన సీఎం కప్ -2024 గ్రామస్థాయి పోటీలు.కొడిమ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని క్రీడాకారులు రాష్ట్రస్థాయి సీఎం కప్- 2024లో రాణించాలని కొడిమ్యాల ఎస్ఐ సందీప్,ఎంఈఓ శ్రీనివాస్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు.సీఎం కప్ -2024 కొడిమ్యాల గ్రామస్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం హెచ్ఎమ్ ఏ.విజయేంద్ర అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై సౌధం సందీప్,ఎంఈఓ అయిత శ్రీనివాస్ లు హాజరై మాట్లాడుతూ కొడిమ్యాల విద్యార్థులు అధిక సంఖ్యలో సీఎం కప్- 2024 ను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నందుకు వారిని అభినందించారు.తెలంగాణ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీని రూపొందించిందని, తద్వారా క్రీడల్లో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు.కో-కో క్రీడాకారులు మోడల్ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ బాలికలు కొడిమ్యాల విద్యార్థులకు ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించగా క్రీడాకారులకు ఎస్ఐ సందీప్, ఎంఈఓ శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్, ఎంఈఓ ఐత శ్రీనివాస్,హెచ్ ఎం,క్రీడల కన్వీనర్ ఆచి విజయేంద్ర,క్రీడల నిర్వాహకులు, పిడి బూట్ల రాజ మల్లయ్య, సీనియర్ క్రీడాకారులు కృష్ణంరాజు, పోచమల్లు,పిడి అనుప్ రెడ్డి, ఉపాధ్యాయులు మన్మధరెడ్డి, తిరుపతిరెడ్డి,అంజయ్య, క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీఆర్ఆర్ఎస్ నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 7**

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు సభ్యులు కలిసి వినతి పత్రం సమర్పించారు.,, సోమవారం నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అలాగే రజకులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి రజకులను ఆదుకోవాలని ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వృత్తిదారులను ఆదుకోవాలని రజక వృత్తిదారులకు 10 లక్షల బీమా తో పాటు రజక బంధు 10 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని అన్ని మండల కేంద్రాల్లో ఆధునిక దోబిగాట్లు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు...కార్యక్రమంలో రజక రిజర్వేషన్ సమితి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ బండారి, గౌరవాధ్యక్షులు యాదేశ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే శివన్న ప్రధాన కార్యదర్శి సీఎం చంద్రమౌళి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, ఉద్యోగ సంఘం నాయకులు సతీష్, యాదయ్య,ధర్మపురం జంగయ్య, రఘు, సత్యం, రాజు, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ భవనానికి శంకుస్థాపన

## విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 7 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండల కేంద్రం లో ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి వనపర్తి నియోజకవర్గంలోని గోపాల్ పేట్, రేవల్లి,మండలాల్లో పర్యటించారు.పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.గోపాల్ పేట్ మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లిలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణ భవనానికి శంకుస్థాపన చేశారు. పోలికే పహాడ్ గ్రామం లో జింకల బీడు తండా లో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన చేశారు. మండల పరిధిలో అంగన్వాడీ భవనానికి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శీల రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, గోపాల్ పేట్ టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షులు మంగ దొడ్డి నాగ శేషు యాదవ్ మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య , మాజీ ఎంపీపీ శేఖర్, కేతేపల్లి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఎండి బాలపీర్,తహసీల్దార్ ఎంపీడీవో ఏపీఎం,అంగన్వాడీ సిడిపిఓ సూపర్వైజర్లు,ఆశ వర్కర్లు,కాంగ్రెస్ నాయకులు, వైద్యాధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య గ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్లస్టర్ స్థాయి చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె....

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 7 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులపాటు నిర్వహించేటటువంటి సీఎం కప్ పోటీలు క్లస్టర్ స్థాయిలో అన్నపురెడ్డిపల్లి, మర్రిగూడెం తొట్టిపంపు మూడు పంచాయతీలకు జరుగుతున్న ఆటల పోటీలను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# క్రిస్మస్ పండుగ కానుకలు పంపిణీ...

తెలుగు వెలుగు ప్రతినిధి

క్రిస్మస్ పండుగ రాబోతున్న శుభసంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఇంద్ర హిల్స్ జెరూసలేం ప్రార్ధన మందిరం రెవరెండ్ ఎం రాజు చర్చ్ లో శనివారం డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు క్రిస్మస్ పండుగ కానుకగా డివిజన్ లోని ఫాస్టర్లకు కానుకగా బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉద్యమకారులు రాములు గౌడ్, సాయి గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, బలస్వామి, అజయ్, నవీన్, ఆల్విన్ కాలనీ డివిజన్ క్రైస్తవ కమిటీ జనరల్ సెక్రెటరీ మోడీ, ట్రెజర్ తుని, సభ్యులు పాస్టర్ సైలెస్, సామిల్, దేవదాస్, గోపి, నాగభూషణం, నాగేశ్వరరావు, పాస్టర్ కోకిల,పాస్టర్ నతినల్ తదితరులు పాల్గొన్నారు.




# కెపిహెచ్బి కాలనీలో వలవలనాయుడు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ కు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వలవల నాయుడు కెపిహెచ్బి కాలనీలో నిర్మించిన నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావును, ఎమ్మెల్సీ నవీన్ రావును, కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరాలను వలవల నాయుడు శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన గృహప్రవేశం చేసిన సందర్భంగా వలవల నాయుడు కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆశీర్వదించారు. కే పి హెచ్ బి కాలానికి చెందిన పలువురు నాయకులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండ కమ్యూనిస్టు జెండా:
## సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

పేద ప్రజలకు అండ కమ్యూనిస్టు జెండా అని కుత్బుల్లాపూర్ మండల సిపిఎం కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్ట్) సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభల సందర్భంగా శనివారం గాజులారామారం డివిజన్ రోడమేస్త్రి నగర్లో ప్రాంతంలో పార్టీ జండాను పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు అనంతరం ర్యాలీ గా ప్రగతి నగర్ కు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి.వెంకన్న,సలీం శంకర్,పార్టీ మండల నాయకురాలు రావుల స్వాతి, పసుల అంజయ్య,ఈ. దేవదానం,డి. కరుణాకర్, జాకీర్, అంబయ్య,భాష,పార్టీ కార్యకర్తలు మల్లారెడ్డి, ఆంజనేయులు,ముక్తార్, ఆరిఫ్ నర్సింలు, సాయి, ఖలీల్, షఫీ, సద్దాం, వజీర్ తదితరులు. బయలుదేరిన వారిలో ఉన్నారు..



# ఈనెల 15న ఆల్విన్ కాలనీ దీన దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు...
## నామినేషన్ దాఖలు పోటీ చేసే అభ్యర్థులు...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 దీన్ దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఈనెల 15వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. సంక్షేమ సంఘానికి జరగబోయే ఎన్నికలకు ప్రదీప్ రెడ్డి, టీ సంపత్ రెడ్డి ప్యానల్ తరఫున ఎస్ ప్రదీప్ రెడ్డి అధ్యక్షులుగా, టి సంపత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ గా, ఎం కృష్ణ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ గా, కే వెంకటేశ్వర్లు కోశాధికారిగా, పీవీ సుబ్బారెడ్డి జాయింట్ సెక్రెటరీగా మరియు కే శ్రీధర్ బాబు కల్చరల్ సెక్రటరీగా తమ తమ నామినేషన్ పత్రాలను ఎలక్షన్ ఆఫీసర్ కి శుక్రవారం దాఖలు చేశారు.



# ప్రజా ప్రభుత్వ పాలనకు ఏడాది, తెలంగాణ పునర్నిర్మాణానికి ఇది పునాది...

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

తెలుగు వెలుగు ప్రతినిధి

ఏడాదిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం భవిష్యత్ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్, కేపీహెచ్ బి డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్ లు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తా, మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని, భవిష్యత్ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని, ఇప్పటికే ఎక్కడా లేని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి, సన్నాలకు బోనస్ ఇచ్చిందని అన్నారు. భారతదేశంలోనే తొలిసారి 50 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసింది. ఆరోగ్యశ్రీ రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకం కింద రూ. 500 వంట గ్యాస్ సిలిండర్, జీరో కరెంట్ బిల్ వంటి పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. అందుకే ఆ పార్టీని ప్రజలు ఓడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, విట్టల్ రెడ్డి, గోపిశెట్టి రాఘవేందర్, గూడెపు నాగరాజు, మేకల మైఖేల్, డివిజన్ అధ్యక్షులు, మొయినుద్దీన్, సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్లు జమీల్, ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి జహంగీర్, కూకట్ పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం, కలికోట బాలరాజ్, మహేష్, రంగస్వామి, అంజి రెడ్డి, కనకయ్య, సుంకన్న, సంజీవ, అప్పారావు, పవన్, జిబిన్, అక్బర్, నరేష్, ఏ బ్లాక్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, రజిత, భారతమ్మ, రేష్మ, కృష్ణవేణి, బొలిశెట్టి శిరీష, వాణి, సుజాత, సుధా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం, మూసి అభివృద్ధితో హైదరాబాద్ కు మరింత ఖ్యాతి..

అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి, లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తాం...

బిజెపి బిఆర్ఎస్ ఒకటే, రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిన కెసిఆర్, ఆ రెండు పార్టీలు కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం...

ఆరు గ్యారంటీల అమలుతో రాష్ట్రం మరింత అభివృద్ధి...

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి...కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత... కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్..

తెలుగు వెలుగు ప్రతినిధి

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు.

ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డిల ఆధ్వర్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ సభా కార్యక్రమానికి హరివర్ధన్ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అయితే గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలు ఏకమై అడ్డుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం దృష్టిని ఆకర్షించింది అన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఒక్కటేనని చీకట్లో ఒప్పందాల కుదుర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి కృషిలో భాగంగా మూసి ప్రక్షాళనతో హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచడంతోపాటుకార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత రంగారెడ్డి, నల్గొండ జిల్లా రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపడితే బిజెపి బీఆర్ఎస్ లు



అడ్డుకుంటున్నాయని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మూసి అభివృద్ధి ప్రక్షాళన ఆగదని అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రంలో ఉన్న నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల దురుద్దేశ పూరిత విమర్శలకు ఆకర్షితులై వారి మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణా రాజ్ పుత్, ఫణీంద్ర కుమార్, సంజీవరావు, మేకల మైకల్, పొడుగు అప్పారావు, సంధ్య, రేష్మ, జోజమ్మ, డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంగస్వామి, శివ చౌదరి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, బుచ్చి మల్లి, బాల్నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోను, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిదే...
## ఎమ్మెల్యే కృష్ణారావు

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రభుత్వం నుంచి దివ్యాంగులకు రావలసిన పరికరాలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కూకట్పల్లి ఐడియల్ చెరువు వద్ద ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వికలాంగులకు బ్యాటరీ త్రీ వీల్ సైకిళ్లు, సంక కర్రలు చేతి కర్రలను వీల్ కుర్చీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. వికలాంగుల అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు అందించాల్సిన పరికరాలను, ఈ ప్రభుత్వం వికలాంగుల పెంచిన పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వికలాంగులకు అండగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉంటాడని గతంలో తన సొంత నిధులతో వందల మందికి ఉచితంగా మోటారు సైకిలను అందించామని రాబోయే రోజుల్లో మరి కొంతమందికి ఉచితంగా మోటార్ సైకిళ్లు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వికలాంగులకు రావాల్సిన పరికరాలను వచ్చే విధంగా అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు కొన్ని నాగేశ్వరావు రాష్ట్ర నాయకులు బుద్ధికొండ కిరణ్ , అధ్యక్షులు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజా దేవి...

తెలుగు వెలుగు ప్రతినిధి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో ని చైతన్య నగర్ నాగదేవత గుడి లో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా 108 కిలోల భస్మార్చన కార్యక్రమంలో భక్తులతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం పూజారులచే ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నరసయ్య, బాలరాజు, నర్సింగ్ రావు, అనిల్ ,మల్లేష్, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులపైనే దేశ భవిత:

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.

### ఘనంగా ఫాదర్ మాడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నేటి విద్యార్థులపైనే రేపటి దేశ భవిత ఆధారపడి ఉందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విద్యార్థులకు సూచించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఫాదర్ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసంగా..ఉత్సాహంగా... కొనసాగింది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడి చదివితే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. విద్యార్థుల మనోభావాలకనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అప్పుడే వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు.పాఠశాల కరస్పాండెంట్ పద్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం కుత్బుల్లాపూర్ మండలంలోని ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు.విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దరమే తమ లక్షమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రవికిరణ్,ప్రవళిక, అధ్యాపక బృందం తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ భాయ్,స్థానిక నాయకులు బలరాం,పండరి,పత్తి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్ట్ సిరిగారి శ్రీనివాస్ నేత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ బొలిశెట్టి నాగలక్ష్మి శిరీష కాంగ్రెస్ లో చేరిక...

### పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించిన పార్టీ శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తా, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ బొలిశెట్టి నాగలక్ష్మి శిరీషకు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి నాగలక్ష్మి శిరీష మాట్లాడుతూ కాల్వ సుజాత కాంగ్రెస్ పార్టీలో ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని, అలాంటి సుజాత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారి స్ఫూర్తితో నేను ముందుకు నడుస్తానని అన్నారు.




# ఎమ్మెల్యే శంకరయ్య వెలమ కులస్తులపై చేసిన

### అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కూకట్పల్లి వెలమ సంఘం నిరసన కార్యక్రమం...

### శంకరయ్య పై కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దగ్ధం...

### శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు వినతి పత్రం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎర్రబెల్లి సతీష్ రావు,కంచనపల్లి నాగరాజుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి వెలమ కులానికి చెందిన పలువురు నాయకులు వీర్లపల్లి శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కు విన్నవించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకరయ్య దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి అనంతరం కూకట్ పల్లి ప్రధాన రహదారి పైన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తర్వాత కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకరయ్య పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధిగా శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఒక కులాన్ని టార్గెట్ గా చేసుకొని విమర్శించడం ఎంతవరకు సమంజసం అన్నార. ఒక కులాన్ని తాగే చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం, విమర్శించి తిట్టడం పైన కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోకపోతే తమ వెలమ కుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒకరు అమ్మను ఎంతగా ప్రేమగా చూసుకుంటారో వారి కులాన్ని కూడా అంతగానే అభిమానిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాలకు సంబంధించి రాజకీయ నాయకులు ప్రస్తావించడం మంచి పద్ధతి కాదని ఇకనైనా ఆ తీరుని మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వెలమ అసోసియేషన్ నాయకులు ములుగు ఆనందరావు, ఎర్రబెల్లి వాసుదేవరావు, ఉదయ్, సోమేశ్వరరావు, ప్రభాకర్ రావు, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్పల్లిలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం...

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు కూకట్ పల్లీ నియోజకవర్గం న్యూ శక్తి దివ్యంగుల సంస్థ వారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరవగా విశిష్ట అతిథిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపిని న్యూ శక్తి వికలాంగుల సంస్థ అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి చిరంజీవి సభ్యులు స్వాగతం పలికి ఈటెల రాజేందర్ ని సన్మానించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న వారు వికలాంగులు కారు దివ్యంగులు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికలాంగులను గౌరవించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్లు వాటాను పెంచి మానసికంగా వారికి ధైర్యాన్ని ఇచ్చినటువంటి వ్యక్తి ప్రధానమంత్రని వారు తెలియజేశారు. గతంలో అనేకసార్లు దివ్యాంగుల సమస్యలపై నేను పోరాటం చేశానని మరియు భవిష్యత్తులో కూడా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి భరోసా ఇస్తున్నానని ఈటెల రాజేందర్ తెలియజేశారు. తదనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. దివ్యాంగులకు వీల్ చైర్ లను, మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, ఇతర సంఘాల నాయకులు మరియు దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వెలమ కులస్తులపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వ్యాఖ్యలు అనుచితం...

## మాజీ కార్పొరేటర్ రంగారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు స్పందిస్తూ చాలా బాధాకరమని తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన ముఖ్యమంత్రులు ఎవరు కూడా కులాల ప్రస్తావనికి తీసుకురాకుండా అన్ని కులాల ప్రజలందరూ సమానమే అని పరిపాలనా మీద దృష్టి పెట్టి వారికి తోచిన విధంగా అభివృద్ధి చేసి ఎలక్షన్ అప్పుడు చేసిన అభివృద్ధి చెపుతూ చేయబోయే అభివృద్ధిని మేనిఫెస్టో ద్వారా పెట్టి ప్రజల దగ్గరికి వెళ్లి ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజల దీవెనలు అడిగేవారు అన్నారు. మరి ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలాసార్లు చాలా కులాల గురించి అవహేళన చేస్తూ మాట్లాడేవారని ఆయన ధైర్యం చుసుకొని షాద్ నగర్ శాసనసభ్యులు శంకరయ్య రెచ్చిపోయి వెలమ కొడుకుల్లారా అని చెప్పి వెలమ కులస్తులను చంపేస్తానని నిన్న సోషల్ మీడియా ద్వారా మాట్లాడడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా వివిధ కులాల వారు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు ఇలాంటి ప్రస్తావని ఎప్పుడు రాలేదని మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నప్పుడే ఇలాంటి ప్రస్తావని ఎందుకు వస్తుందో ప్రజలందరూ కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ఉద్యమంలో అన్ని మతాలను వారిని అన్ని కులాల వారిని కలుపుకొని రాను అనుకున్న తెలంగాణను తీసుకొచ్చిన తర్వాత కూడా అన్ని మతాలవారికి, కులాల వారికి స్థలాలు, భవనాలు, కట్టించి అన్ని రకాలుగా అన్ని కులాలలో ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలని పలు పథకాలు కూడా పెట్టిన కేసీఆర్ నీ ఉద్దేశించి వెలమ కులస్తులని దూషించారా అని ఎమ్మెల్యే శంకరయ్య పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రంగారావు అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచి ఎంతో ఆనందాన్ని పంచుతున్నాయి...

## మాదిరెడ్డి యుగంధర్ రెడ్డ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు నమ్మకంతో ఉండి ఎంతో సంతోషంగా జీవనం గడుపుతున్నారని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం కావస్తున్న సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశానుసారం కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్లోని ఇంద్రానగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీశ్రీనగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఇంటింటికి విస్తృతంగా తిరిగి కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేశామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సంవత్సరం క్రితం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూడకుంటున్నామని అన్నారు. ఉచిత విద్యుత్తు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లో ఎంతో ఆదరాభిమానాలు పొందుతున్నాయని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలి:

## ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు.శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ లో అంబేద్కర్ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వి.గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుట కోసం దేశంలోని బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు భారత పౌరులకు స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలని చక్కని రాజ్యాంగాన్ని అందజేశారన్నారు.రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి మనువాదులు ప్రయత్నిస్తున్నారని భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐ.ఎన్ టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జనార్ధన్,కాంగ్రెస్ నాయకులు రవీందర్,శ్రీనివాస చారి,భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు..




# నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు అండగా నిలుస్తున్న పిఎన్ఎంఏ స్కూల్ యాజమాన్యం...

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు అండగా నిలుస్తున్న పిఎన్ఎం స్కూల్ యాజమాన్యం ప్రతి ఒక్కరిని ఆదుకోవడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి పిఎన్ఎం స్కూల్ వారి ఆధ్వర్యంలో శివానంద ఆశ్రమం, అమ్మ నాన్న ఫౌండేషన్, వైదేహి ఫౌండేషన్ వారితో పాటు మరికొన్ని ఆశ్రమాలకు పిఎన్ఎం స్కూల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా 90 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పిఎన్ఎం స్కూల్ ఏర్పాటు నాటినుండి ప్రతి సంవత్సరం సామాజిక సేవలు అందించడంలో ముందుంటుందని వృద్ధులకు, అనాధలకు సరుకులను పంపిణీ చేయడం సంతోషమన్నారు. ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం గర్వకారణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపట్ల హనుమంతరావు, అశ్విని సుబ్బారావు, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి...

## పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా పలువురు లబ్ధిదారులకు మంజూరైన రెండు లక్షల పది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని ,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తపస్ అధ్యక్షులు హన్మంత రావు

**కొడిమ్యాల:డిసెంబరు7(తెలుగు వెలుగు).**

జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రము కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం లోని అంజన్న ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసుగంటి హన్మంతా రావు శనివారం రోజున దర్శించుకున్నారు.వచ్చే ఎమ్ ఎల్ సి ఎన్నికలలో తపస్ అభ్యర్థి గెలుపొందాలని ఆయన అంజన్న ను వేడుకున్నారు. ఆయన వెంట తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కొడిమ్యాల మండల అధ్యక్షుడు ఏనుగు ఆదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి అంకం రాజ గంగయ్య,తదితరులు ఉన్నారు.



# హుజురాబాద్ పట్టణ బీజేపీ సంస్థాగత ఎన్నికల సశక్తీకరణ్ అభియాన్

## 30,36,48,49 బూత్ ల అధ్యక్షుల కమిటీ ప్రకటన..

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 7)**

బీజేపీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు సంస్థాగత ఎన్నికల పర్వ్ పురస్కరించుకుని శనివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రాజు ఆధ్వర్యంలో, ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ శ్రీ దండు కొమరయ్య,బూత్ సశక్తీకరణ్ అభియాన్ లో భాగంగా బూత్ నిర్మాణం కోసమై ప్రతీ బూత్ లో 11o1 సభ్యులు ఉండే విధంగా ప్రతీ బూతుకు ప్రాథమిక సభ్యత్వం చేసిన సభ్యులకు ఒక వాట్సాప్ గ్రూప్ ను బూత్ కమిటీ కి ఒక వాట్సాప్ గ్రూప్ వారితో క్రియేట్ చేపించి,వారు తప్పకుండా ఆ బూత్ వోటర్ లిస్టులో పేరు ఉండేవిధంగా వెరిఫికేషన్ చేసి, ఆ బూత్ లో అందరి ఆమోదయోగ్యం పొందిన పిదప బూత్ అధ్యక్షునిగా అతనిని శాలువాతో చిరుసత్కారం అందరి సమక్షంలో ఎన్నుకుని ప్రకటించారు... శనివారం హుజూరాబాద్ పట్టణంలోని 30,36,48,49 బూత్ ల అధ్యక్షున్ని కమిటీ ని ప్రకటించారు..కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు రావుల వేణు, పట్టణ ఉపాధ్యక్షులు యాంసాని శశిధర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్, శక్తి కేంద్ర సహయోగి సబ్బని రమేష్, శక్తి కేంద్ర సహాయోగి యాళ్ల సంజీవరెడ్డి, శక్తి కేంద్ర సహయోగి తిప్పబత్తిని రాజు, దళిత మోర్చా అధ్యక్షులు బోరగాల సారయ్య, ఎన్నికైన బూత్ అధ్యక్షులు యాట రాజేష్ కన్నా, తాళ్లపెల్లి దేవేంద్ర, రవళి, క్యాస వెంకటేష్ మరియు హరీష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# కింగ్‌ఫిషర్ టవర్స్‌లో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన

## ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి

**న్యూఢిల్లీ, డిసెంబర్7 తెలుగు వెలుగు ప్రతినిధి:**

ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరులోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్‌లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.



# మీ పోరాటానికి అండగా ఉంటాం

## అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం

### ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి

### బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి

### లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం

### భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు

**హైదరాబాద్,డిసెంబర్7**
**తెలుగు వెలుగు ప్రతినిధి:**

వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరపున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో



సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరపున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరఫున, న్యాయపోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

# తెలంగాణ పల్లెల్లో ఇంటర్నెట్ విప్లవం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పల్లెలే దేశాభివృద్ధి సూచికలు. ఒక దేశం పురోగతిని గ్రామీణ ప్రాంతల్లో ప్రజల జీవన పరిస్థితులు నిర్వచిస్తాయి. తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రం రాష్ట్రం అనేక రకాలుగా ప్రగతి సాధించింది అనేది నిజం. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌళిక సదుపాయాల కల్పన రంగాలలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి సర్కార్ దీనిని ముందుకు తీసుకువెళు తోంది. ఈ క్రమంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ విప్లవాన్ని తీసుకురాబోతోంది. ప్రతి ఇల్లు ఇక ఇంటర్నెట్ సౌకర్యాన్ని పొందనుంది.రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. రాష్ట్రంలోని లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించనుంది. ఇది వైఫై కనెక్షన్ లాంటిది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు టెలిఫోన్, పలు తెలుగు ఓటీటీలను గ్రామీణ ప్రజలు చూడటానికి వీలుపడుతుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం దీనిని ప్రారంభిస్తారు. తరువాత మిగిలిన గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. దేశంలోని అన్ని గ్రామాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో భారత్ నెట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి రూ.2,500 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికి అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించేందుకు ఫైబర్ నెట్ కనెక్షన్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవస్థ ఏర్పాటు బాధ్యతను టీ ఫైబర్ సంస్థ తీసుకుంది. ప్రతి ఇంటికి రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారు. దీన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచి




సీఎం నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటుచేస్ఫి ÷బైర్‌నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీసుస్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయి. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానంతో పాటు డిజిటల్ సేవలు అందించడమే టీ-÷బైర్ లక్ష్యం. టీ ఫైబర్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్(టీ-ఎన్‌వోసీ) నుంచి ఈ వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాం. 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు తొలిదశలో 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు చేశాం. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్(పీవోసీ)లో భాగంగా తొలిదశలో మద్దూరు, సంగుపేట్, అడవి శ్రీరామ్‌పూర్ గ్రామాల్లో టీ÷బైర్ ట్రయల్ సేవలను ఈనెల 8న సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. నిజానికి, ఈ స్కీంకు సంబంధించి గత సెప్టెంబర్ నుంచే రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది.

# కాంగ్రెస్ అంటేనే ఏమార్చడం

మొదటిపేజీ తరువాయి

ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆయనకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు. భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. ఆర్ఆర్ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పట్టణం మధ్య నుంచి రోడ్డు వెళ్లడంతో మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికిగాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి.. బాధితులతో కలిసి ఆర్ఆర్ఆర్‌ను మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్‌మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు. కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం. రైతులను కాదని సర్వేలు నిర్వహించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడం. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు. నాడు ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు. రేవంత్ రెడ్డి.. మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా?. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీతో.. ఆర్ఆర్ఆర్ భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు. కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి హామీ అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690